THE ANDHRA PATRIKA, MADRAS

పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు పెద్దలు
గ్రంథకర్త:
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల 2/- తపాలా ఖర్చు రు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

317839

Regd No M 1118 | సంపుటం 37 సంచిక నెం 211 | వికృతి సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి గురువారం 2-11-1950 | విడిపత్రిక వెల 1 అణా

కమ్యూనిస్టుచైనా పంపిన సమాధానానికి భారతప్రభుత్వ అసంతృప్తి

'దౌర్జన్య విధానాన్ని అనుసరించే దేశాల ధోరణిని గమనించి మనం జాగ్రత్తపడాలి'

జన్మదినోత్సవసభలో పటేల్ హెచ్చరిక. ఉపప్రధాని దేశసేవ: నెహ్రూ ప్రశంస

సర్దార్‌కు కానుకగా 15 లక్షల బహూకరణ

అహ్మదాబాదు అక్టోబరు 31: ప్రపంచేతిహాసంలో టిబెట్ వంటి శాంతికాముకదేశం మరొకటిలేదు అయినా కమ్యూనిస్టు చైనా సైన్యాలు టిబెట్‌లో ప్రవేశించినవి హింసాత్మకమైన విధానాల ననుసరించే దేశాల గతి మనం తెలుసుకోలేము అందువల్ల మనం జాగ్రత్తగా ఉండి, ఆత్మరక్షణకు సంసిద్ధులం కావాలి," అని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు నేడు ఉద్బోధించారు

ఈ రోజు సర్దార్ పటేల్ 75 వ జన్మదినోత్సవాలు అహ్మదాబాదులో జరిగినవి తెల్లవారుఝామున 4 గంటలకు ఆయన నిద్ర నుండి లేవగానే పండితనెహ్రూ పంపిన అభినందన సందేశం ఆయనకు చేరింది

అతిరుశాత రోజల్లా దేశం నలుమూలల నుండి సందేశాలు వేరుతూనే ఉన్నవి. జయపూరు, పాటియాలా, గ్వాలియర్, ద్రంగధ్రా సంస్థానాల రాజప్రముఖులు కేంద్ర సంస్థానాలశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్‌తో కలసి ప్రత్యేక విమానంలో నేడిక్కడకు వచ్చి, స్వయంగా తమ అభినందనలను ఆయనకు అందచేశారు వారు సర్దార్ పటేల్‌తో అల్పాహారం స్వీకరించి, ఇక్కడనుండి తిరిగి వెళ్ళిపోయారు.

బొంబాయినుండి, సౌరాష్ట్రసమాఖ్యనుండి కూడా కొందరు మంత్రులు ఇక్కడికివచ్చి, ఆయనను సందర్శించారు

సాయంకాలం లాల్‌దర్వాజాస్థలాలలో బ్రహ్మాండమైన బహిరంగసమావేశం జరిగింది ఆ సమావేశంలో ప్రసంగిస్తూ సర్దార్ పటేల్ పైవిధంగా ఉద్బోధించాడు. అదే సమావేశంలో సౌరాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కన్నయలాల్ దేశాయ్ 15 లక్షల రూపాయ కానుక చెక్కును సర్దార్

3-వ పేజీ చూడుడు

టిబెట్ సమస్య పట్ల ధోరణి ఆశాభంగం కల్గించిందని పెకింగ్ కు మరొకలేఖ

రహస్యపరిశీలనకు అందజేసినట్లువార్త

గురువారంనాడు మంత్రి వర్గంలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 1 పెకింగ్‌లోని భారతరాయబారి సర్దార్ కె యం పణిక్కర్, భారత ప్రభుత్వం పంపిన సమాధానాన్ని కమ్యూనిస్టు చైనా విదేశాంగ కార్యాలయానికి అందచేసినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది

టిబెట్‌పై దండయాత్రవల్ల తమకు కలిగిన ఆశ్చర్య విచారాలను వెల్లడిస్తూ తాము క్రితం వారం పంపిన లేఖకు కమ్యూనిస్టు చైనా పంపిన సమాధానం తమకు అసంతృప్తికరంగా ఉన్నదనిగూడ భారత ప్రభుత్వం పెకింగ్ ప్రభుత్వానికి తెలియవరచినదట. టిబెట్‌పై కమ్యూనిస్టుచైనా చర్యపట్ల భారత ప్రభుత్వం తమ ప్రాతికూల్యాన్ని వువరుద్వాటించింది

భారత మంత్రివర్గం రేపు సమావేశమై టిబెట్‌పై చైనా దండయాత్రవల్ల యేర్పడిన పరిస్థితిని, సింహావలోకనం చేస్తుంది పెకింగ్ ఢిల్లీల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలు రేపు సాయంకాలం వెల్లడి కావచ్చునవి తెలుస్తున్నది

విదేశాంగ వ్యవహారాల ఉపసంఘం, యీ ఉదయం సమావేశమై, కమ్యూనిస్టుచైనా సమాధానాన్ని పరిశీలించినపిమ్మట, మధ్యాహ్నం భారతప్రభుత్వం మరొకలేఖను కమ్యూనిస్టుచైనా ప్రభుత్వానికి పంపినది

టిబెట్‌లోలోపలికి చైనా సేనల ప్రవేశం

న్యూఢిల్లీ, నవంబరు 1: చైనా సేనలు దండయాత్ర వ్యవహారం యెలా సాగుతున్నదీ యింతవరకూ పరిపూర్ణ సమాచారమేమీ అందలేదు కాని, చైనాసేనలు, కికాంగ్ ప్రాంతం నుండి సరిహద్దు దాటి టిబెట్ ప్రవేశించినట్లు ఒకవార్త తెలుపుతున్నది.

భారతదేశానికి దలైలామాప్రయాణం

దలైలామా, ఆయన కేబినెటు మిన్నటి వరకూ (పోనుపారం) లాసాలోనే ఉన్నట్లు తెలుస్తున్నది వారిరువురను భారతదేశం చేర్చుటకు కన్నాపాలు జరుగుతున్నవి రాజధానిలాసాలో- ఉద్రిక్త పరిస్థితి తీవ్రంగా ఉన్నది.

భారత సైన్యం

టిబెట్‌లో, గ్యాంట్సేలో, ఉంచిన కొద్ది భారతసైన్యాన్ని, భారతప్రభుత్వం ఉపసంహరించ వలదలేదని తెలియవచ్చింది.

భారతీయ వ్యాపారస్థులను, భారతదేశంనుంచి లాసాపట్టి వచ్చే క్రయాణీకులను రక్షణయిచ్చే నిమిత్తం యీ సైన్యాన్ని భారత ప్రభుత్వం అక్కడ ఉంచింది. ఈ శతాబ్దారంభంలో చైనాతో కుదుర్చుకొన్న ఒడంబడిక మరకు సమర్థించే, యీ సైన్యాన్ని భారత ప్రభుత్వం టిబెట్‌లో ఉంచింది. కొన్ని రహదారీ బంకరాలు, కొన్ని రాజపోళ మార్గాల కేంద్రాలనుగూడా భారత ప్రభుత్వాధీనంలోనే ఉన్నవి.

ఏప్రిల్ 10 మొదలు హైద్రాబాదులో వోటింగు

హైద్రాబాద్, నవంబరు 1: హైద్రాబాద్ ప్రభుత్వ ఎన్నికల కమిషనరు శాస్త్రీయంగా నిర్ణయించిన జాబితిబట్టి, సంస్థానంలో ఏప్రిల్ 10 నుండి 18 వరకు జరగవలసిన ఎన్నికల సందర్భంలో ఓటింగు జరగవలసియున్నది. అని నిన్న ఒక ప్రకటన వెలువడింది సంస్థానం మొత్తం మీద వచ్చే ఎన్నికలకుగాను 90 అసెంబ్లీ సభ్యులు ఓటర్లుగా చేర్చబడినారు హైద్రాబాద్ సంస్థానానికి సంబంధించినంతవరకు అనుసరిస్తున్న ప్రకారం ఓటింగు జరపటానికి చిక్కు లేమీ లేవని ప్రధాన ఎన్నికల కమిషనరుకు తెలియజేయబడింది అని ఆ ప్రకటనలో ఉన్నది.

ఉత్తరకొరియాపై జెట్ విమానాల యుద్ధం

టోకియో నవంబరు 1: అమెరికన్ విమానాలకు, కమ్యూనిస్టు జెట్ విమానాలకు ఉత్తర కొరియాపై ప్రచండమైన యుద్ధం నేడు జరిగింది. ప్రపంచ చరిత్రలో రెండు పక్షాల జెట్ విమానాల మధ్య యుద్ధం జరగ ఇదే ప్రథమమని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

సమితి కార్యదర్శి పదవికి ట్రిగ్వీలీ రాజీనామా సమస్య

సర్వసభ్య సమావేశంలో రష్యా ప్రతిపాదన ఓటమి

సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ

లేక్‌సక్సెస్ అక్టోబరు 31 ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ ఉద్యోగ పరిమితిని 8 సం॥ కాలం పొంచాలని పశ్చిమ రాజ్యాలతో పాటుగా 14 దేశాలు కలిపిచేసిన ప్రతిపాదనపై ఇర్వను వాయిదా వేయాలని రష్యాచేసిన ప్రతిపాదనను సమితి సర్వసభ్య సభ నేడు నిరాకరించింది పోనియట్ తీర్మానానికి ప్రతికూలంగా 45 వోట్లు అనుకూలంగా 8 వోట్లు వచ్చినవి 9 మంది సభ్యులు తటస్థంగావున్నారు

అమెరికన్ సులాముగా మారిన ట్రిగ్వీలీని మళ్ళీ సమితి కార్యదర్శి పదవిలో ఇరికించటం సమితికే హానికలిగిస్తుందనీ ఒక వైపున అతడు మళ్ళీ నియమింపబడినా రష్యా అతణ్ణి కార్యదర్శిగా గుర్తించదనీ సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీ సమావేశంలో స్పష్టపరిచాడు కొరియా సమస్యలో తనుని ప్రతిఘటించినందుకు రష్యా లేని శిక్ష పెడుతున్నదని చేసిన ఆరోపణ నిరాధారమైనదనీ, ఫిలిప్పీన్ ప్రతినిధి కోరల్ రోమ్యులో, లెబనాన్ ప్రతినిధి చార్లెస్ మాలిక్, ఇండియా ప్రతినిధి బి ఎన్ రావు, మెక్సికో ప్రతినిధి సెర్వోలను రష్యా సమర్థించినందీ అమెరికా ప్రతినిధి వీటో ప్రయోగిస్తానని తెలిపిందకపోతే వారిలో ఎవరికయినా 7 వోట్లు వచ్చి ఉండేవని విషిన్‌స్కీ సవాల్ చేశాడు

చర్చ

సమావేశం ప్రారంభం కాగానే సోవియట్ ప్రతినిధి మాలిక్ లేచి "లీఎందని పొడిగింపు విషయమై భద్రతామండలి ఏసిఫార్సును చేయలేదు కనుక సర్వసభ్య సభ ప్రస్తుత సమస్యను భద్రతామండలికి ఉదహరించాలి" అని ప్రతిపాదించాడు

భద్రతామండలి సిఫార్సు చేయలేదు కనుక లీఎందని పదిమంది పొడిగించాలని 14 దేశాలు కలిసి ఒక ప్రతిపాదన చేసినవి భద్రతామండలిలోనే అమెరికా ఈప్రతిపాదన చేయగా రష్యా వీటో చేసింది

సోవియట్ ప్రతిపాదనపై వోటింగుజరిగి అది ఓడిపోయిన వెంటనే పోలిష్ ప్రతినిధి కాట్బాకీ లేచి సోవియట్ ప్రతిపాదన మీద వోటింగు జరగటానికి 24 గంటల వ్యవధి ఉండటం అవసరం అని అక్షేపించగా, అధ్యక్షుడు ఎంతోజం దానిని తోసివేశాడు

అమెరికావాదం

అనంతరం అమెరికా ప్రతినిధి జార్జెట్ ఆస్టిన్ లేచి మాట్లాడుతూ, ట్రిగ్వీలీ నిష్పక్షపాతంగానే వ్యవహరిస్తాడనీ సమితి ప్రణాళికను ఉల్లంఘించడనీ, శాంతి సహకారాలకే పాటుపడతాడనీ అన్నాడు కొరియా సమస్యలో ట్రిగ్వీలీ ఉత్తర కొరియన్ దురాక్రమణను ప్రతిఘటించి నందుకోసం రష్యాపగ

8-వ పేజీ చూడుడు

'1951 మేలోపుగా ఎన్నికలు పూర్తికావడం మంచిది'

రాష్ట్ర ఎన్నికోద్యోగులసభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 31 కొత్త ఎన్నికలు 1951 మే లోపున పూర్తి కావాలని ప్రధాని పండిత నెహ్రూ రాష్ట్రాల ముఖ్య ఎన్నికోద్యోగులకు ఇవాళ ఇక్కడ తెలియజేశాడు

పంట నూర్చిన కాలంలోగాని, ఎండా కాలంలోగాని బహుశా ఎన్నికలు జరపడం సులభసాధ్యం కాదని కొంతమంది గానించిన విజ్ఞప్తులను ప్రస్తావిస్తూ వాతావరణ వైపరీత్యాలుగాని కాలస్థితిగతులుగాని ఎన్నికల అలస్యానికి కారణంగా పరిగణింప జేయరాదని పండిత నెహ్రూ చెప్పారు

సంగ్రహ పట్టీలనూ, సంకేతాలను అంతా మొదటి నుండి లెక్కించే ఈ సాధారణ ఎన్నికలను త్వరలో జరపడం సాధ్యమేయనుని తన అభిప్రాయమైనట్లు ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కాలావధి లేకుండా ఇలాగే నిరవధిక ప్రభుత్వాలుగా కొనసాగడానికి వల్లకాదు కాబట్టి ఎన్నికలు 1951 మే లోపల పూర్తియవుతాయని మనం మన మనస్సులలో నిశ్చయం చేసుకోవాలని నెహ్రూగారు చెప్పారు

వోటర్ల మీదగాని, ఇతరుల మీదగాని ఎలాటి ప్రభావం గాని ఒత్తిడి గాని వచ్చిన ఆక్షేపణలుగాని, ఫిర్యాదులుగాని రానివిధంగా ఎన్నికలు నిర్వహింపవలసి ఈ లక్ష్యంపై ఎక్కువదృష్టి పెట్టవలసినదని ఆయన అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగానూ న్యాయంగానూ ఉండకపోతే మన రాజ్యాంగ దట్టనిర్మాణమే దుర్బలమై మన రాజ్యాంగయంత్రాంగ మూలకందాలకే ఆటంకాలు ఏర్పడుతుందనికూడా అన్నారు

"మన భవిష్యద్రాజకీయ జీవితానికి పస్నెలందిద్దగల మొట్టమొదటి ఎన్నికలు ఇవే కాబట్టి ఎన్నికలసమయం నిర్వర్తించే అందరు ఉద్యోగులూ, అందుకు సంబంధించిన ప్రభుత్వాలూ ఎన్నికలు నిజానికి స్వేచ్ఛగానూ న్యాయంగానూ జరిగేటట్లు సాధ్యమైనంత కట్టుదిట్టాలు చేయవలె" నని హెచ్చరించారు

"దాదాపు 16 కోట్లమంది వోటర్లు పోలింగు స్టేషనులకు వెళ్లడం చరిత్రలో నే ఒక అపూర్వమైన విషయం కాబట్టి మనం నేర్పుతోనూ, నిష్పక్షపాతంగానూ, జరిపించామంటే దేశానికి గొప్ప బలమూ, గౌరవమూ లభిస్తుంది" అని అన్నారు.

రేపటితేదితో ముగియనున్న ఎన్నికోద్యోగుల మహాసభ గారు ఇవాళ ఎన్నికలు జరపవలసిన పద్ధతులూ మొదలైన అంశాలను చర్చించి చర్చించారు

బెర్నార్డ్ షా అవసానదశ

అపస్మారస్థితిలోవున్నట్లువార్త

అయోట్ సెంట్లారెన్సు హెర్ట్‌ఫోర్డ్‌షైర్ అక్టోబరు 31 ప్రఖ్యాత ఆంగ్లనాటక రచయితయైన జార్జిబెర్నార్డుషాకు అవసానదశ సమీపించింది. స్పృహతప్పింది అపస్మారస్థితిలో వున్నాడు. ఇప్పటికీ యింకకొద్ద టికో, ఆయన జీవితగడువు పరిపూర్తి అవుతుందని నేటిరాత్రి వైద్యులు ప్రకటించారు స్వగృహంలో షా చాలా ప్రమాదకరమైన జబ్బులో ఉన్నాడు. తనకుతానై ఆహారం తీసుకోగలస్థితిలోలేడు, అని వైద్యులుచెబుతున్నారు

వైద్యులమాటలు కొంత అతిశయోక్తిగా ఉన్నవని, ఆయన యింకకొద్దిరోజుల పాటు జీవించవచ్చునని, కాని ఆసన్నమరణావస్థలోనే ఉన్నాడని, 'షా' గృహనిర్వాహకురాలు అన్నది.

షా కు సన్నిహిత మిత్రురాలైన జాన్సీ యీ వేళ షా ను సందర్శించింది 94 ఏళ్ళ నాటకకర్తవద్ద కూర్చుని, ఆయనసమీపపుచ్చుటకు యెలా ప్రయత్నించిందీ మనస్సుకరిగేట్లు చెప్పింది.

జార్జి బెర్నార్డ్‌షా క్రితంసారి రెండుసార్లు శస్త్రచికిత్సపొందాడు క్రిందపడి తొడ ఎముక విరగగొట్టుకొన్నందుకు ఒకసారి మూత్రపిండము కాధవల్ల మరొకసారి శస్త్రచికిత్స చేయవలసివచ్చింది ఆయన యిప్పుడు చాలా నీరసంగా ఉన్నాడు యీ సెలారంధమున నే హాస్పిటల్ నుండి ఆయన స్వగృహానికి వచ్చాడు. చాలా నీరసంగా ఉన్నప్పటికీ రాత్రి సుఖంగా నిద్రపోయాడని ఆయన యింట్లో విచారించగా తెలియవచ్చింది.

10 రోజుల క్రితం చూచినప్పటికంటె యిప్పుడు చాలా నీరసంగా ఉన్నాడని, లేడీ - స్టార్ జాన్సీ చెప్పింది ఆయన నిద్రపుచ్చడానికి తలనొప్పిరుతూ నేను అక్కడనే కూర్చున్నాను యేదోకొంత ధారకం పోట్లో పోయాలని ప్రయత్నించాను కాని తాగుటకు పనేమీ ఒప్పుకోలేదు తన గృహనిర్వాహకురాలను తప్ప మరెవరినీ ఆయన చూచుటకు యిష్టపడుటలేదు" అని ఈమె చెప్పింది.

నేపాల్ బ్రిటన్‌ల మైత్రి ఒడంబడిక

లండన్, అక్టో 31: నేపాల్, బ్రిటన్‌ల శాశ్వతంగా అమలు ఉండే పరస్పర మైత్రి ఒడంబడిక కుదుర్చుకొనినట్లు బ్రిటిషు విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది. ఈ ఒడంబడికపై బ్రిటిషు ప్రభుత్వం తరఫున లెఫ్ట్ కెంట్ కర్నల్ జాన్కాపర్ నేపాల్ ప్రధానమంత్రి పర్ మహారాజా మోహన్ శంషేర్ జంగ్ బహదుర్ రాణాలు, యిరువురు నేపాల్ రాజధాని ఖాట్మండులో సంతకాలుపెట్టారు.

ఉభయ దేశాలమధ్య ఉన్న స్నేహ సంబంధాలను దృఢతరం చేసుకొనుటకే యీ ఒడంబడిక కుదుర్చుకోబడినది 1923 డిసెంబర్ 21 న బ్రిటన్ నేపాలులు ఒక మైత్రి ఒడంబడిక కుదుర్చుకొన్నవి ఇండియా పాకిస్థాన్‌లు యేర్పాటవడంచేత, ఆ ఒడంబడిక యిప్పుడు చెల్లదని అందుచేతనే యీ కొత్త ఒడంబడిక కుదుర్చుకొనవలసివచ్చినదని తెలుస్తున్నది

తెలంగాణా ప్రాంతంలో దుండగుల గాలింపు కార్యక్రమం

గత మాసంలో మొత్తం 11 మంది హత

సికంద్రాబాద్ నవంబర్ 1 గత మాసంలో పోలీసులు ఉత్తర వరంగల్ నరుపురం అడవిలోని దుండగుల రహస్యస్థావరంపై దాడిచేసి 6 గురు దుండగులను కాల్చిచంపారు అక్కడ నాలుగు తుపాకులు పట్టుబడినవి

కరీంపల్లి గ్రామంపై జరుపబడినదాడిలో ఆయుధాలు తీసుకొని వెళ్లుతున్న తీవ్రవాద కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారు దుండగీళ్లు కాల్చి చంపబడినారు.

దక్షిణ వరంగల్‌లో పోలీసులు ఒక్కరుండు యిద్దరు దుండగులను కాల్చివేశారు

నల్గొండజిల్లాలో గత మాసంలో పోలీసులు, దుండగులకు మొత్తం నాలుగు పోరాటాలు జరిగినవి. వీటిలో ఇద్దరు దొంగలు మరణించారు 49 జరిమానాలు, ఒకవాంగ్మూలపటములు, కోడిదుస్తులు, ఆహారధాన్యాలు పంటపొలాలు కమ్యూనిస్టు సాహస్వతకుడి పోలీసులకు పట్టుబడినవి.

దుండగులను పట్టుకొనుటకుగాను మిగతా జరిపిన గాలింపు కార్యక్రమంలో గురు దుండగులు అరెస్టు చేయబడినారు దుండగీళ్లు కాల్చి చంపబడినారు.

గంటల పంచాంగం

విక్రతి సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి
1950 సం॥ నవంబరు 2 గురువారం
గు॥ సప్తమి సా 5-57 పుష్య 24-0 వర్జ్యం
శ 12-12 ల 2 35 శు.
బు॥ అష్టమి నవంబరు 3 శుక్రవారం
గు॥ అష్టమి సా 6 53 పుష్య ఉ 6-5 వర్జ్యం
సా 7-30 ల 3 10 శు.

ఆంధ్రపత్రిక

ప్రసిద్ధిరు లేయవి యొనరించిన నరవర, అనంతుప్రియము తనమనంబున కగు దా జిట్రిగాములకునవి సేయకునికి పరాయణము టూరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

విక్రతి సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి
గురువారం

ఆర్థికమంత్రి వివరణ

అదనులో కనుక జాగ్రత్తపడిన దేశ ఆర్థిక వ్యవస్థనుగురించి ఆందోళన చెందవలసిన అవసరము లేదని భారత ప్రభుత్వ ఆర్థిక సభ్యుడు చింతామణి దేశ్‌ముఖ్ తెలుపుట సంతసింపవలసిన విషయము, గమనించవలసిన విషయము. జాగ్రత్తపడుట అనగా ఏమి చర్యలు తీసికొనుటో ఆయన వివరించెను.

భారత ప్రభుత్వము మూడులక్ష్యములతో వ్యవహరించవలసియున్నది ప్రభుత్వ వ్యయమును శీఘ్రముగా తగ్గించుట, దేశములో అంతర్గతముగా నున్న సాధన సంపత్తిని ఇనుమడింపజేయుట, పెట్టుబడి వ్యయములను పునః పరిశీలించి వాటిలో నేది అత్యవసరము అన్నదానిని నిర్ణయించుట ఈ మూడు అంశములను దృష్టిలోనుంచుకొని వ్యవహరించిన, ఆర్థికవ్యవస్థను బలీయము చేయుటకు, బడ్జెటులోని ఒడిదుడుకులను దిద్దుటకు తోడ్పడి, విదేశ పెట్టుబడులను ఆకర్షించుటకు సాధ్యమగును దేశఆర్థిక వ్యవస్థలో స్వాభావ సిద్ధముగ లోపము అనునది లేదనియు, ఇతర దేశములకు ఇవ్వవలసిన మొత్తములను ఇచ్చుటలో పరిస్థితిని చక్కచేసికొని, ద్రవ్యోల్బణమును అరికట్టి, ధరలను అదుపులోనుంచుకొనవలెనని భారత ఆర్థిక మంత్రి అభిప్రాయము.

ఆర్థికమంత్రి ప్రకటనను గమనించిన విదేశ పెట్టుబడి ఆవశ్యకత అనునది ముఖ్యవిషయముగా ద్యోతకమగుచున్నది.

"విదేశములనుండి ఇంతవరకు దేశములోనికి ప్రవహించిన పెట్టుబడుల ప్రమాణము నాకేమాత్రము తృప్తి కలిగించలేదు" అని ఆయన తెలిపెను ప్రభుత్వ ప్రకటన ప్రకారము విదేశములనుండి వచ్చిన పెట్టుబడులలో బ్రిటనునుండి వచ్చినదే అత్యధికముగ నుండెను వారిది రు 600/- లక్షల వరకుండెను అమెరికా నుండి వచ్చినది దాదాపు ఏమీ లేదనే చెప్పవచ్చును. అమెరికా వారు ఇంత పెడముగా నుంచొనుటకు భారత విదేశ విధానము రణమే మో అని అనుకొనిన దేశముఖ్ ఆ వ్యాఖ్యానము కాదనెను స్వదేశములోనే పెట్టుబడి క్రవ లాభసాటిగనున్నట్లు వారు ఎంచుచుండిరనెను. ఇది నిజము కచ్చును అంతేకాక యుద్ధము గలదను భయముతో అమెరికా తన యావచ్ఛక్తిని తన దేశములోనే వినియోగించి ఉత్పత్తిని అధికము చేయుటయుండు నిమగ్నమగుచున్నది

కాబట్టి తదితర దేశములనుండి పెట్టుబడిని ఆశించవలసి యుండును విదేశ పెట్టుబడులు అవసరమైనట్లు ఆర్థికమంత్రి విశ్వసించుచున్నట్లు వ్యక్తమగుచున్నది ఆయన అభిప్రాయముతో ఏకీభవింపక తప్పదు దక్షిణ, ప్రాగ్దక్షిణ ఆసియా ఆర్థిక అభివృద్ధి పథకముల గురించి చర్చించిన లండను సమావేశముకూడ ఇంతవరకు వచ్చిన వాటికన్న ఎక్కువగా విదేశ పెట్టుబడులు లభ్యమైనగాని, ఈ దేశములలో ప్రాథమిక జీవన ప్రమాణమును సాధించుటకు అవసరమైన పథకములను అమలుచేయ సాధ్యము కాదని అభిప్రాయపడినదట. కాబట్టి విదేశ పెట్టుబడి ఆకర్షించుటకు ప్రయత్నించవలెను ఇంతవరకు ఏ దేశమునుంచి పెట్టుబడులను ఇచ్చెదమని సూచన రాలేదు

అందువల్ల విదేశవిధానములోగాని, దేశీయ విధానములోగాని ఏదైన పరివర్తన వచ్చుట అవసరమా అని ప్రశ్నవచ్చుట సహజము ప్రతిశావిలేఖరులు ఆర్థికనభ్యుని ఆ ప్రశ్న అడిగిరి విదేశ విధానమునుగురించి తాను మాట్లాడ వీలు లేదనెను అయితే దేశీయ విధానములో మాత్రము, ద్రవ్యోల్బణమును పూర్తిగ అరికట్టి, ఆర్థికవ్యవస్థను బలీయముగా నుంచవలెననెను విదేశములనుండి వ్యాపారులు పెట్టుబడి పెట్టవలెననిన, దేశీయ విధానములో నున్న కంట్రోలు, పరిశ్రమలను క్రమబద్ధము చేయుట, జాతీయముచేయుట, విదేశపెట్టుబడులను ఏ విధంగా చూచేది మొదలైన అంశములు కొంతవరకు విచారణీయములు కావలవు "అయితే ఈ విషయములో నాకేమీ భయములేదు వారికి సమంజసమైన సదుపాయములను కలుగజేయవలెను" అని ఆర్థికమంత్రి తెలిపెను బహుశః ఈ విషయమున భారత ప్రభుత్వము సుస్పష్టము చేయగలదు. విదేశ పెట్టుబడికి అభ్యంతరము కలుగజేయమని, ప్రోత్సహించెదమని భారత ప్రధాని ఇదివరలో చెప్పియుండెను = అయితే దేశీయ పెట్టుబడులకు హానికరముగ మండరాదని మాత్రము చెప్పెను విదేశ పెట్టుబడులను అర్థించుట లోగాని, ఆశించుటలోగాని అనౌచిత్యముగాని న్యూనతగాని ఏమాత్రము లేదు వెనుక సోవియటు రష్యాకూడ దానికి అంగీకరించినది

వ్యయము తగ్గించు ప్రయత్నము ఎక్కువ ఫలితము నీయగలదని ఆయన నమ్ముచున్నట్లు లేదు ఆ ప్రయత్నముయొక్క ఉద్దేశముల విలువనే ఆయన ఎక్కువగ పరిగణించుచుండెను దేశములోని అంతర్గత ఆర్థిక శక్తిని ఎట్లు ఇనుమడింపచేయగలదను దానికి సమాధానము ఇవ్వ నిరాకరించెను అయితే పన్ను విధానమును సంస్కరించుటకు, ఆదాయ ప్రమాణములను గురించి పరిశీలన జరుగుచున్నట్లు తెలిపిరి. దీనివల్ల వారి అభిప్రాయము కొంతవరకు ద్యోతకమగుచున్నది తమ ఖర్చును, తగ్గించుకొనవలెననీ, పెద్ద ఎత్తు దీర్ఘకాలపు పథకములను తాత్కాలిక ముగ నిలుపుదల చేయవలెననీ, ఉత్పత్తికి తోడ్పడని పథకములకు ఉపక్రమించవద్దని కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములకు సలహానిచ్చెను ఋణములను సాధించుట కష్టమని రాష్ట్రప్రభుత్వములకు తెలియని విషయము కాదని ఆర్థిక సభ్యుడనుటవల్ల వారికి మరొక హెచ్చరిక అని చేరుగ చెప్పనవసరము లేదు అదేవిధముగ మద్యనిషేధ కార్యక్రమమును గురించి తానేమీ చెప్పదలచలేదనుట కూడ, ముందువెనుకలు చూడకుండ రాష్ట్రములు దానికి ఉపక్రమించుట క్రమముకాదని ఆయన అభిప్రాయపడుచున్నట్లు వ్యక్తమగుచున్నది ముందైననూ రాష్ట్ర ప్రభుత్వములు కేంద్రప్రభుత్వ సలహాలను పాటించుట అవసరము

కాలక్షేపం

పాకిస్థాన్ రాజకీయాలు అరం కావడం కష్టం కోగేంద్రనాథమండల్ బయటపడ్డ తరువాత అవి కొంచెం అర్థం అవుతాయనుకున్నాంగాని అట్టిఆశకూడా ఏమీ కనపించడంలేదు పైగా పిరయత్ ఏలబడి పాకిందిపోతున్న రాజ్యంలో ముఖ్యాధికారి అయిన లియాఖత్ లీఖాన్ స్వయంగా సత్యాన్ని ఖూనీ చేస్తున్నాడని శ్రీ మండల్ అనడంవల్ల ఆ అర్థం కావడం మరింత క్లిష్టం అయిపోతున్నది

* * *

సత్యం అన్నది కళ్లకు కనిపించేదస్తువైతే దాన్ని ఖూనీచేస్తున్నాడన్నా, చేసాడన్నా మనం నమ్ముతాం. మరి ఇది కళ్లకు కనపడేది కాదా యిది. అందువల్ల ఖూనీ చేయడం అంటూ ఎట్లా పంథిస్తుంది? కాని ఇంత కాలంబట్టిపాకిస్థాన్‌లోవుండివచ్చిన మండల్‌కు ఎటూ కాదనగలం అటువంటి వీలు కనిపించదు. అందువల్ల పాకిస్థాన్‌లో సత్యం అన్న పదార్థం కాని పదార్థానికి ఏకోఒకటి జరిగివుంటే నే గాని ఆయన ఖూనీ అన్నంతి ఘాటుమాటను వాడివుండడని భావించక తప్పడంలేదు

* * *

యిలాటి అచ్చటవత్యానికి జరిగినపనిమీద న్న ప్రశ్న మిగిలిపోతున్నది పాకిస్థాన్ ముస్లింరాజ్యంఅని పాకిస్థానీ పెద్దలేచెప్పుకుంటున్నారుకాబట్టి, ముస్లింమగవాళ్లు తమఅతిసన్నిహితులైనవాళ్లు, ఆడవాళ్లను బయటకు కనపడకుండా, ఏమిచేస్తారో, అదేయిప్పుడు సత్యంఅన్న దానిపట్లకూడా అనువర్తింపచేస్తున్నారనిమండల్ అంతటి ఘాటుమాటలను వాడివోయినా, అందరికీ అర్థంఅయిపోతూనే వుంది అంటే, పాకిస్థాన్‌లో ముస్లింలు తమస్త్రీలకు బుర్ఖాలను తొడిగినట్లే, ఈ సత్యానికి తిద్వారా అఖిలమైన పాకిస్థాన్ రాజకీయాలకు బుర్ఖా తొడుతున్నారని అర్థం

* * *

ప్రపంచంలో కొన్ని దేశాల రాజకీయాలకు 'బరక్ కర్రక్' రాజకీయాలని ఒకరు పేరుపెడితే, ఆ రాజ్యాల తాలూకు మనుష్యులు కొంతమంది అట్లా అంటున్న రాజ్యాల రాజకీయాలకు 'గోర్లెక్ కర్రక్' రాజకీయాలని పేరు పెట్టారు అంటే, రాజకీయాలు ఏదో ఒక కర్రక్ అంటూ తేలకపోతే, వాటికి రాణింపు లేకుండా వుందని వ్యక్తం అవుతున్నది కాబట్టి కర్రక్ అంటే బరఖాలు ఆ యా రాజ్యాల రాజకీయాలు తగిలించి కొప్ప వవుకూవుండగా, అసలు దేశంలో సగంపైగావుండే స్త్రీ జనాభాకు అటి బుర్ఖాలను తగిలించిన మేము రాజకీయాలకుమాత్రం ఎంగుకు తగిలించలేమని, ఆ 'బరక్' న 'గోర్లెక్' కొటి పారవేసి మిగిలిన కగెన్‌ను బురఖాచేసిన లియాఖత్ అలీఖాన్ ఆధిపత్యంలో పాకిస్థాన్‌లో బుర్ఖా రాజకీయాలు వంటూ ప్రవేశపెట్టాడు. ముందు కాలంలో పాకిస్థాన్ పిల్లల్లో జరిగే హీమరీ పరీక్షలలో ఇవ ప్రశ్న ఒకటి తప్పకుండా వుంటుందని ఇప్పుడే మనం వూహించవచ్చు ప్రశ్న -ఎట్టి రాజకీయాలవల్ల లియాఖత్ లీఖాన్ పాకిస్థాన్ గొప్పతనాన్ని నిలిపాడు? జవాబు -బుర్ఖా రాజకీయాలవల్ల

* * *

కాని, ఈ బుర్ఖా రాజకీయాలకు విరక్కర్రక్ రాజకీయాలకు, గోర్లెక్ కర్రక్ రాజకీయాలకు వున్నంతటి పటిష్టతగాని, పొందికగాని వుండదేమోనని అనిపిస్తుంది. అని రెండూ ఎట్లా లోపం రాజకీయాలు ఇది గుడ్డిపేలికల గడ్డిం రాజకీయం అదికాక, ఆ లోపం రాజకీయాలవల్ల వారు ఏమీ పొందించారు గాబట్టి, మనం చూడాలి ఈ బుర్ఖా రాజకీయాలవల్ల ఏమో పొందించచ్చునన్న భావంలో ఇమిటేషన్ కొంత కనిపిస్తుంది ఇమిటేషన్, ఎప్పుడైనా ఇమిటేషన్ అవుతుంది గాని, అంతకుమించి ఒక దమ్మిడీ ఎత్తుగూడా ముందుకు పోదు సరిగదా, ఆఖరి ఇది, ఇది అనిఅందరికీ తెలిసినతరవాత, శృంగభంగం గూడా అవుతుంది.

* * *

ఇమిటేషన్‌లకు దిగితే శృంగభంగంతప్పదని చెప్పేకథలు గాథలుచాలా వున్నాయి పులిని చూచి పక్కవాతలు పెట్టుకోవడంఅన్న పామెతఎంతో దూరమా పోనవసరంలేకుండా తెలుగులో నేవుంది. అయితే దీనింటే గూడా మంచికథ గాడిద పులి వేషం వేసినకథ ఆ కథలో అదిఎంతపులి వేషం వేసినా, ఆఖరికి పట్టుబడిపోతుంది అట్లాగే, ఇమిటేషన్ రాజకీయాలుకూడా ఎప్పుడో ఒకరోజున బటబయలై పోతాయి. బుర్ఖా లూ అగవు. ఖూనీలూ పనికిరావు ఒకవిషయం ఏమిటంటే, సత్యం అన్నది బుర్ఖాలలో దాగేది కాని, ఖూనీలో దక్కేదికాని కాదు ఇప్పుడుకాకపోతే మరోరోజునఅది బయటపడుతుంది. ఆరోజు కోసం మండల్ కంగారుపడకుండా, కాచుకొన్నారోవడంలుంచిది

ఇకముందుకూడా బ్రిటన్‌కు మార్షల్‌పథక సహాయం

అమెరికన్ నిర్వహణాధికారి వివరణ

వాషింగ్టన్ అక్టోబర్ 31: బ్రిటనుకు మార్షల్ పథకం కింద ఇకముందు ఎటువంటి సహాయం అవసరం ఉంటుంది అన్న విషయాన్ని పరిశీలించే అంశంమీద సమాధానం కుదిరినదని అమెరికన్ విదేశ సహాయ కార్యక్రమ నిర్వాహకుడు విలియం ఫోస్టర్ నేడు పెల్లడించాడు. ఆ పరిశీలన చాలా లాభదాయకమని తాను బ్రిటిష్ ప్రభుత్వానికి చూచించినట్లు అతడు తెలియజేశాడు.

"ఇప్పుడు బ్రిటన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని పట్టి బ్రిటనుకు మార్షల్ పథక సహాయం పూర్తిగా నిలిచిపోవటం జరగదు. అవసరం వస్తే అదుకొనటానికి వీలు కల్పించబడ్డది.

బ్రిటనకి పూర్తిగా అవసరాలు తీరిపోతేగు బ్రిటిష్ డాలర్ బంగారు నిలవలలో వచ్చిన పెరుగుదల తాత్కాలికమైనదే కాబట్టు బ్రిటన్ తలపెట్టిన ఆయుధోత్పత్తి కార్యక్రమానికి డాలర్ సహాయం కావలసి రావచ్చు ఇంకా అనేక అవాంతరాలు రావచ్చు అందువల్ల పరిస్థితుల్లో వచ్చేమార్పులకు తగినట్లుగా మారగల వ్యవస్థను అమెరికన్ విదేశ ఆర్థిక సహాయసంస్థ ఏర్పాటు చేస్తున్నది.

పశ్చిమరాజ్యాల ఆయుధోత్పత్తి కార్యక్రమానికి కావలసిన ముడిపదార్థాలను కీలక పదార్థాలను సప్లయిచేసే దేశాలలో డాలర్ నిలవలు ఎక్కువగావచేరే అవకాశంఉన్నది అయితే ఆడాలర్లు బ్రిటన్ మొదలైనమార్షల్ పథకపు దేశాలకుచేరే అవకాశం అట్టే కనిపించలేదు

మరొకవిషయం బ్రిటిష్ డాలర్-బంగారు నిలవలు పెరగటానికి అమెరికా బ్రిటిష్ పౌండ్లను కొనటం ఒక ముఖ్య కారణమని చెప్పటానికి ఆధారం కనిపిస్తున్నది." అని ఫోస్టర్ వివరించాడు.

లెవీపద్ధతి మానివేసేసూచన

కోయంబత్తూరుజిల్లాలో పరీక్షార్థముఅనులు పరచబడిన లెవీపద్ధతి క్రమక్రమగఅమలుజరగక అందుకొన్నిలో పాలు తెలియవచ్చినందుకారణమున ఆపద్ధతి మానివేసేవిషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

యుపి లెజిస్లేటివ్ కౌన్సిలులో ప్రభుత్వ ఓటమి

జమీందార్ల సవరణకు సభవారి అంగీకారం

లక్నో, అక్టోబరు 31 ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలులో ప్రభుత్వమువారికి నేడు తలవని తలంపుగా ఓటమి సంభవించెను సం॥రాల జమీందారీ రద్దుబిల్లుకు ప్రతిపక్షమువారు ప్రతిపాదించిన సవరణ ఒక వోటు మెజారిటితో ఆమోదింపబడెను ఎనుపభలో ఈ బిల్లు చర్చలో ప్రభుత్వమువారికి కలిగిన మొదటి ఓటమి యిదియే భూములు ఎవరి స్వాధీనములో నున్నవో వారికి ప్రొబేయిటరీ హక్కుల రికార్డులలో ఎవరి పేరులున్నవో వారికి తాత్కాలిక పరిహారము చెల్లించవలెనని డెమాక్రటిక్ కాన్సర్వేటివ్ పార్టీకి చెందిన పెర్‌కోటరాణి భూల్ కుమారి సవరణ కోరుచున్నది.

ఇది జమీందార్లకే నష్టము కలిగించునను కారణమునను తాత్కాలిక పరిహారము నిచ్చుటలో యిబ్బందు లేర్పడునను కారణమునను రెవిన్యూ శాఖ మంత్రి సవరణను ప్రతిఘటించెను వోటుకు పెట్టగా సవరణకు అనుకూలముగా 14 వోట్లు, సవరణకు ప్రతికూలముగా 18 వోట్లు వచ్చెను

ఈ నిర్ణయముపై సభవారి నిర్ణయమును ప్రభుత్వమువారు మార్చ ప్రయత్నించవలసి రావెన్యూమంత్రి ఒక ఇంటర్ వ్యూలో చెప్పెను. కాంగ్రెసు సభ్యులు కొందరు సభలో లేకపోవుటవల్ల ప్రభుత్వమునకు ఈ ఓటమి కలిగినది ప్రభుత్వ విధానము యెడల సభవారికి విశ్వాసము లేదని అరమరికలేదనీ ఆయన చెప్పెను తిరువాత ప్రతిపాదింపబడిన సవరణలు గొప్ప మెజారిటీతో ఓడిపోవుటయే సభవారికి ప్రభుత్వ విధానముపై విశ్వాసమున్నదనుటకు నిదర్శనమును ఆయన చెప్పెను

ముదిమి వెరుగని ముసలి!

బళ్ళారి, నవంబరు 1: ఇక్కడకు 12 మైళ్ళ దూరానవున్న ఎర్రగుడి గ్రామంలో పుట్టప్ప అనే ఆయన వున్నాడు ఆయనకు రాబోయే జనవరి నాటికి 106 ఏళ్లు నిండుతాయి ఇప్పటికీ ఆయన మామూలు ఎంతిమాత్రమూ తిగ్గలేదు, తీవి అంతకంటే తీసిపోలేగు బాలంలో అందరిలాగే కష్టపడి పనిచేసి, రోజుకు మూడుపాళ్లు పచ్చిగడ్డిమోపులు మోసుకొస్తాడు. భార్య చనిపోవటం మూలంగా కొంతకాలం ఇంట్లోపని కూడా తానే చేసుకొంటాడు.

పుట్టప్ప 1846 జనవరిలో ఒక పేద కుటుంబంలో జన్మించాడు. ఈయన వృత్తి వైద్యం

తన పూర్వపు సుఖదిజీవనమును మననం చేసుకొంటూ, తనను కలుసుకొన్న పిటిఐ విలేఖరితో, ఆయన తన 35 వ ఏట మొదటి వివాహం, 60 వ ఏట రెండో వివాహం చేసుకొన్నానని చెప్పాడు. ఆయనకు రెండవ భార్యవల్ల ఐదుగురు సంతానం కలిగారు 8 మంది మనమలు, మనుమరాండ్రు, 5 మంది మునిమనమలు, మునిమనుమరాండ్రును ఎతిన పుట్టప్ప పోయిన తన భార్యలు ఆదర్శహిందూగృహిణులని సగర్వంగా చెపుతాడు

బాల్యంనుంచీ అలవాటు పడివున్న బీద భోజనానికిమించి అయిన ఏమీ తిన కొల్లడు ఇంతవరకూ ఆయన కాఫీ టీలు త్రాగలేదు, పొగముట్టలేదు మిగిలి వున్న దంతాలతో మిరి రోజుకు రెండుపాళ్లు తినడానికు రెండు జొన్న రొట్టెలు చొప్పున తింటాడు. ఆ రొట్టెలతోపాటు మూర, పెరుగు లేదా మజ్జిగ పుచ్చుకొంటాడు కొద్దిగా చెముడు, మరుపుతప్ప ఆయనలో ముసలి లక్షణం ఏమీలేగు క్రమఅయినా లేకుండా ఎంతదూరమైనా నడవగలడు.

ఈ రోజుల్లో పెప్పరిలి పోతున్న ధరలను చూచి పుట్టప్ప ఎంతిమాత్రమూ ఆశ్చర్యపడటంలేదు ఇది ఇలా జరుగుతుందని అతనికి ముందే తెలుసు. పుట్టప్ప తండ్రిగారు ప్రాకృత "లంకంలో సర్వధారి (1948) తో కలియుగం అంతమై, యుగం ఆరంభమౌతుందనీ అప్పుడు జొన్నలు కేవలం 1 కి రూపాయి చొప్పున అమ్ముతారనీ, ప్రజలలో నీతి అశేషం పూర్తిగా దిగజారిపోతుందనీ వ్రాశారట.

నవభారత చరిత్ర కంతికీ విక్టోరియా మహారాణి పరిపాలన కాలమే స్వర్ణయుగమని యీయన నమ్మకం.
(స్వ వి)

కంట్రోళ్ల నిర్వహణకై అట్లీ ప్రభుత్వానికి శాశ్వతాధికారం

పార్లమెంటులో జార్జిరాజు ప్రసంగము

లండన్, అక్టోబర్ 30 " ఉత్పత్తి, పంపకం, వాడకం, ధరలు మొదలైనవాటిని కంట్రోలు చేయటానికి ప్రభుత్వానికి గల అధికారాలను శాశ్వతం చేయవలసినదని లేబర్ ప్రభుత్వం ప్రతిపాదించబోతున్నదని జార్జిరాజు నేడు ప్రకటించాడు పార్లమెంటు కొత్త సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజు చేసే ఉపన్యాసంలో ఆయన ఈ అంశాన్ని వెల్లడించాడు.

యుద్ధకాలంలో ఏర్పడ్డ అవాంతర పరిస్థితులవల్ల ప్రభుత్వానికి ఇవ్వబడ్డ అధికారాలను శాశ్వతంగా చేతిలో పెటుకొనటానికి లేబర్ ప్రభుత్వం నిశ్చయించటంవల్ల కన్సర్వేటివ్‌లతో పెద్ద సంఘర్షణ జరిగి, తిరిగీ ఎన్నికలు జరగటానికి దారి తీయవచ్చునని భావించబడుతున్నది

జార్జిరాజు ఉపన్యాసాన్ని ప్రధాని అట్లీ తయారు చేశాడు.

జార్జిరాజు ప్రసంగంలో ఈ కింది అంశాలు ఉన్నవి.

"కొత్తగా ప్రతిపాదించబడ ఈ కంట్రోలు అధికారాలు సమంలో అందరికీ పూర్తిగాపని కల్పించటానికి దేశ సంపదలు అత్యుత్తమ ప్రయోజనాలకే వినియోగించేటట్లు చేయటానికీ, ద్రవ్యోల్బణను అరికట్టటానికీ వినియోగించబడతవి. ఈ అధికారాలు తగిన విధంగా పార్లమెంటుకు బాధ్యత వహించగలవు

పార్లమెంటు ఈ తడవ సమావేశంలో పంచవర్ష పరిశ్రమ జాతీయకరణ కార్యక్రమంలో ఒకభాగం నిర్వహింపబడుతుంది స్థానికసంస్థల పరిశ్రమలద్వారా పౌరరక్షణ ఎన్నాళ్లనో అభివృద్ధి చేయించటానికి ఒక బిల్లు ప్రతిపాదించ బడుతుంది కోర్టు మార్షల్ విచారణలో సేర నిర్ణయం జరిగిన నిందితులు పై కోర్టులకు అపీలు చేసుకొన టానికి అనుమతిస్తూ ఒక బిలు యుద్ధ కర్తవ్యాలకు పిలిపించబడిన రిజర్విస్టులకు తిరిగి తిమ ఉద్యోగాలు ఇవ్వబడే హక్కును ఇస్తూ మరొక బిల్లూకూడా ప్రతిపాదించ బడతవి

ఆయోధ నిర్మాణ కార్య క్రమంవల్ల జాతికి అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ గృహనిర్మాణ కార్య క్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతి ఇస్తూ ఉంటుంది తాను ఎస్తుతం అనుసరిస్తున్న సాంఘిక విధానమూలసూత్రాలను అమలు జరుపుతునే ఉంటుంది ఆస్తికాలు చట సవరణకూ పక్ష పోషణ ద్వారా ఆహారోత్పత్తి అభివృద్ధికి బిల్లులు ప్రతిపాదించ బడతవి

ప్రపంచం మళ్లీ యుద్ధ భయానికి లోనయింది అందువల్ల అవసరమయిన అదనపు రక్షణ కార్యక్రమానికి కావలసిన చర్యలు ఈ సమావేశంలో ప్రతిపాదించ బడతవి యుద్ధాన్ని నివారించటమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం

కొరియాలో సమితిజెండామీద పోరాడుతున్న సేనలు మొదటిసారిగా దురాక్రమణ దాడులను ఓడిస్తున్నవి మా సేనలకుడా పాల్గొంటున్న ఈ చారిత్రాత్మక చర్య యొక్క గెలుపు ప్రపంచ వ్యవహారాలలో చాలా ప్రధాన విషయాన్ని సూచిస్తున్నది

ఐక్య- స్వతంత్ర- ప్రజాస్వామిక కొరియాను పొందించగలమన్న ఆశలను కలిగిస్తున్నది ప్రపంచశాంతికి ప్రమాదం ఏర్పడితే ఐక్యరాజ్యసమితి దానిని ఎదుర్కొనగలదని నిరూపించినది

వెనకపడ్డ దేశాల జీవిత పరిస్థితులను అభివృద్ధి చేయటంకోసం ఐక్యరాజ్యసమితి సెలకొల్పిన ప్రత్యేక సంస్థలన్నిటితో మా బ్రిటిషు ప్రభుత్వ పూర్తిగా సహకరిస్తుంది. దక్షిణ ఆగ్నేయాసియా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి మా ప్రభుత్వం ఇతర కామన్వెల్తు ప్రభుత్వాలతో కలిసి కృషిచేస్తుంది

శాంతి, స్వాతంత్ర్యాల రక్షణకోసం బ్రిటను ఇతర కామన్వెల్తు దేశాలతో సన్నిహిత సంబంధాలను పెట్టుకునిఉంటుంది ఉత్తర అట్లాంటిక్ ప్రాంతి రక్షణకై ఉత్తర అట్లాంటిక్ ఒప్పందం, (బ్రసెల్స్ ఒప్పందం పశ్చిమయూరప్ సమాఖ్య) దేశాలతో కలిసి పనిచేస్తుంది.

వలసప్రాంతాల, అక్కడి ప్రజల శ్రేయస్సునుగురించి మా ప్రభుత్వం తగినచర్య తీసుకుంటుంది. వలసదేశాల లభ్యవృద్ధికై ఎక్కువ డబ్బును మంజూరుచేయనుని ప్రభుత్వం బిలును ప్రతిపాదిస్తుంది"

పార్లమెంటులో చర్చిల్ విమర్శ

అట్లీఖండన

లండన్, అక్టోబరు 31 బ్రిటిషు ప్రజలకు అమెరికనులకు మధ్య వైరుధ్యం కలిగించడానికి వ్యతిరేక పక్షనాయకుడు ఎకపక్ష చర్చిల్ ప్రయత్నం చేస్తున్నాడని బ్రిటిషు ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ నేడు పార్లమెంటులో ఆరోపణ చేశాడు.

ఆరనజార్జి రాజు పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించిన తరువాత మరి కొలది గంటలలోనే ఈ ఇరువురికి సంఘర్షణ జరిగింది. జార్జిరాజు తన ప్రసంగంలో కార్మిక పక్ష ప్రభుత్వం వారి కొత్త కార్యక్రమం వివరం చెప్పాడు.

రాజు ప్రసంగంలో కొరియాలో అమెరికా సైన్యాలు సాధించిన విజయంప్రసక్తి లేకపోవడం శోచనీయమని చర్చిల్ చెప్పాడు ఈ విజయంవల్ల మే త్రతీయ ప్రపంచ సంగ్రామం సంభవించే అవకాశాలు పన్నగిల్లినవని ఆయన అన్నాడు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కంట్రోలు అమలుపరచడానికి ప్రభుత్వం కొన్ని అధికారాలను తాత్కాలికంగా స్వీకరించింది అవి ప్రభుత్వానికి శాశ్వతంగా ఉండేటట్లు చేయడానికి ప్రభుత్వం ఒకబిలు ప్రవేశపెడుతుందని రాజు తన ప్రసంగంలో ప్రకటించాడు.

ఈ ప్రతిపాదన పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని మించిఉన్నదని చర్చిల్ ఆధిక్షేపించాడు

తన ప్రసంగంలో అట్లీ ఇంకా ఇలా చెప్పాడు -

మిత్రదేశాలతో మనకిప్పుడు అత్యంత సన్నిహిత సహకార సంబంధాలు ఉన్నవి కామన్వెల్తురాజ్యాలమంత్రులు ఇటీవల లండన్‌లో సంభాషణలు జరిపారు ఆసంభాషణల ఫలితాలు చాల సంతృప్తికరంగా ఉన్నవి

ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి ప్రపంచక్షేమానికి ఎంతో ప్రధానమైనది ప్రతిఒక్కరు అగ్నేయాసియాప్రాంతాల ఆర్థికాభివృద్ధికి మా ప్రభుత్వం ఇతర కామన్వెల్తు ప్రభుత్వాలతో కలిసి కృషిచేస్తుంది

శాంతి, స్వాతంత్ర్యాల రక్షణకోసం బ్రిటను ఇతర కామన్వెల్తు దేశాలతో సన్నిహిత సంబంధాలను పెట్టుకునిఉంటుంది ఉత్తర అట్లాంటిక్ ప్రాంతి రక్షణకై ఉత్తర అట్లాంటిక్ ఒప్పందం, (బ్రసెల్స్ ఒప్పందం పశ్చిమయూరప్ సమాఖ్య) దేశాలతో కలిసి పనిచేస్తుంది.

వలసప్రాంతాల, అక్కడి ప్రజల శ్రేయస్సునుగురించి మా ప్రభుత్వం తగినచర్య తీసుకుంటుంది. వలసదేశాల లభ్యవృద్ధికై ఎక్కువ డబ్బును మంజూరుచేయనుని ప్రభుత్వం బిలును ప్రతిపాదిస్తుంది"

పార్లమెంటులో చర్చిల్ విమర్శ

అట్లీఖండన

లండన్, అక్టోబరు 31 బ్రిటిషు ప్రజలకు అమెరికనులకు మధ్య వైరుధ్యం కలిగించడానికి వ్యతిరేక పక్షనాయకుడు ఎకపక్ష చర్చిల్ ప్రయత్నం చేస్తున్నాడని బ్రిటిషు ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ నేడు పార్లమెంటులో ఆరోపణ చేశాడు.

ఆరనజార్జి రాజు పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించిన తరువాత మరి కొలది గంటలలోనే ఈ ఇరువురికి సంఘర్షణ జరిగింది. జార్జిరాజు తన ప్రసంగంలో కార్మిక పక్ష ప్రభుత్వం వారి కొత్త కార్యక్రమం వివరం చెప్పాడు.

రాజు ప్రసంగంలో కొరియాలో అమెరికా సైన్యాలు సాధించిన విజయంప్రసక్తి లేకపోవడం శోచనీయమని చర్చిల్ చెప్పాడు ఈ విజయంవల్ల మే త్రతీయ ప్రపంచ సంగ్రామం సంభవించే అవకాశాలు పన్నగిల్లినవని ఆయన అన్నాడు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కంట్రోలు అమలుపరచడానికి ప్రభుత్వం కొన్ని అధికారాలను తాత్కాలికంగా స్వీకరించింది అవి ప్రభుత్వానికి శాశ్వతంగా ఉండేటట్లు చేయడానికి ప్రభుత్వం ఒకబిలు ప్రవేశపెడుతుందని రాజు తన ప్రసంగంలో ప్రకటించాడు.

ఈ ప్రతిపాదన పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని మించిఉన్నదని చర్చిల్ ఆధిక్షేపించాడు

తన ప్రసంగంలో అట్లీ ఇంకా ఇలా చెప్పాడు -

మిత్రదేశాలతో మనకిప్పుడు అత్యంత సన్నిహిత సహకార సంబంధాలు ఉన్నవి కామన్వెల్తురాజ్యాలమంత్రులు ఇటీవల లండన్‌లో సంభాషణలు జరిపారు ఆసంభాషణల ఫలితాలు చాల సంతృప్తికరంగా ఉన్నవి

ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి ప్రపంచక్షేమానికి ఎంతో ప్రధానమైనది ప్రతిఒక్కరు

'న్యాయ సభలు వీలయినంత స్వతంత్రంగా ఉండాలి"

అధ్యక్షుని ఉద్బోధ

కలకత్తా, అక్టోబరు 31 "సర్వస్వతంత్రమైన న్యాయనిర్వహణాశాఖ స్వతంత్రభావాలయొక్క కొత్తిం జ్యాంగంలో ప్రాతిపదికలక్ష్యం" మని అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదుగారు ఇవాళ కలకత్తా హైకోర్టు బార్ అసోసియేషన్ వారు తమకుగౌరవించిన సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు

ఈ సన్మానసభ సుమారు 40 ఏళ్ళక్రిందట న్యాయవాది వృత్తినిర్వహించి కారులైబ్రరిలో ఏర్పాటుచేయబడింది

రాజేంద్రప్రసాదు గారు ఇటన్నారు — "మనం న్యాయాన్ని ని

సమితి కార్యదర్శి పదవి: రష్యా తీర్మాన ఓటమి

1-వ పేజీ తరువాయి

పటి అతన్ని శిక్షించాలని చూచుస్తున్నట్లు అతిడు ఆలోచించాడు.

ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, బ్రెజిల్, తూర్పు డాటు, యుగోస్లేవియా కూడా ఆస్టిన్‌ని సమర్థించినవి

విషిన్‌స్కీ హెచ్చరిక

అనంతరం విషిన్‌స్కీ లేచి ఈకింది విధంగా హెచ్చరించాడు

"సమితి కార్యదర్శి పదవిని పొడిగించమని కోరటం సమితి చట్టాలకు విరుద్ధం. ట్రిగ్వీలీ కొరియా సమస్యపై మాకు వ్యతిరేకంగా ఉన్నందుకు మేము అతన్ని శిక్షించ ప్రయత్నిస్తున్నాము. చట్టం వ్యర్థమైనదనో అపార్థంకార్యదర్శి పదవికి ఫిలిప్పీన్ ప్రతినిధి జనరల్ రోమ్యులో లేదనో ప్రతినిధి శార్లెస్ మాలిక్ ఇండియా ప్రతినిధి బి ఎన్ రావ్, మెక్సికో ప్రతినిధి పడిల్లా నెర్వోలు ప్రతిపాదించబడ్డారు అందులో రావు తప్ప మిగిలినవారంతా కొరియాలో అమెరికన్ దురాక్రమణను ఆమోదించినవారే అయినప్పటికీ రష్యా వారిని ఆమోదించింది. జనరల్ రోమ్యులోని నియమిస్తే ఆ పదవిని ఎంతో బాగా నిర్వహించగలడు

అమెరికా ప్రతినిధి పీటో చేస్తానని చెదిరించకపోతే ఆయనుసరిలో ఒకరికి తప్పకుండా ఓట్లు వచ్చివుండేవి

ఇంక లీని మేము ప్రతిఘటించటానికి కారణం అతడు సమితిలో అధిక సంఖ్యాక పక్షానికి - అంటే అమెరికాకు - గులాముగా మారిపోయినాడు అతిడు కొన్నాళ్ల కిందట మాస్కోకి ఒక శాంతి పథకాన్ని పట్టుకొచ్చాడు దానిని అసలు తయారుచేసినది వాషింగ్టన్ లండన్ అధికారవర్గాలు ఆ అమెరికన్ విస్తరణోద్యమానికి పరిస్థితులు వీలుగా ఉండేటట్లుచేయుట మేలతిడు ప్రతిపాదించిన 20 సంగల శాంతి పథకపు ఉద్దేశ్యం అతణ్ణి మళ్లీ సమితి కార్యదర్శిగా ఉంచటం సమితిని హేళనచేసే ప్రణాళికను ఆమోదించటమే అవుతుంది ఒక వేళ అతడు మళ్లీ నియమింపబడితే రష్యా అతణ్ణి గుర్తించదు.

ఇంకా 17 మంది ప్రతినిధులు మాట్లాడ వలసిఉండగా సభ వాయిదాపడ్డది.

విలేఖరులగోష్ఠిలో విషిన్‌స్కీ-వివరణ

లేక్‌సక్సెస్ అక్టోబర్ 30: ట్రిగ్వీలీ విశ్వరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పదవికి అనర్హుడని రష్యా ఎందువల్ల భావిస్తున్నదో సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీ నేటి రాత్రి ఇచ్చిన పత్రికా విలేఖరులకు వెల్లడించాడు

లీ నిష్పక్షపాతంగా కానీ, అత్యుత్సుకతతో గానీ వ్యవహరించటంలేదనీ అతడిని నియమిస్తే రష్యా అతడిని గుర్తిం చదనీ విషిన్‌స్కీ స్పష్టంచేశాడు. అయితే విశ్వరాజ్య సమితి అంటే ట్రిగ్వీలీకాదు కనుక, ఆపని సమితికి వర్తించదని కూడా అతడు స్పష్టపరిచాడు.

లీని రష్యావిరసించటానికి యీకింది కారణాలను అతడు ఉదహరించాడు

(1) సోవియట్ అభ్యంతరాలను లెక్కచేయకుండా చిన్న సమితి (సర్వసభ్య సభ హాజరుగా లేని సమయంలో వ్యవహారం నడిపే పరిమితిసభ) స్థాపనను లీ సమర్థించాడు (2) బాల్కన్, కొరియన్ కమిషన్ లస్థాపననుబలపరిచాడు (3) విశ్వరాజ్యసమితికి అన్నిటికన్నా ఎక్కువ ప్రమాదకారణమైన అట్లాంటిక్ ఒప్పందాన్ని అతడు అభినందిస్తాడు (4) అమెరికా సాగిస్తున్న సైనిక దురాక్రమణను పూర్తిగా సమర్థిస్తాడు. (5) శాంతి పథకం అని చేసుపెట్ట అతడు మాస్కోకు తీసుకువచ్చిన పథకం అమెరికన్ సైనిక విధానానికి సరళే

జన్మదినోత్సవ సభలో పటేల్ హెచ్చరిక

1-వ పేజీ తరువాయి

పటేల్‌కు బహుమానాలు సమర్పించారు

ప్రసంగం వివరాలు

ఈ సాయంకాలం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, సర్దార్ పటేల్ ఇలా చెప్పాడు —

"కలియుగంలో 75 సంవత్సరాలు పూర్తయ్యాయనే చెప్పవచ్చు నిండు పైబడినకొలది మానసికక్రమంగా మరణోన్ముఖుడౌతాడు నా జీవితంలో అధికభాగం గాంధీజీ సాహచర్యంలో గడిచింది. నేను సాధించగలిగింది నాకు తెలుసు నాపట్ల మీకున్న గౌరవాభిమానాలను బట్టి నేనే విధంగా జీవితాలాశే నా ఆశేమన

"ఏవ్యక్తి అయినా మరణించిన తరువాతనే ప్రజలమన్నలకు పాత్రుడౌతాడు, లేకపోతే ప్రజలసదభిప్రాయానికి తగినట్లుగా జీవితాంతము ప్రవర్తించవలసిన బాధ్యత పైబడుతుంది.

"పదిహేను లక్షలరూపాలకొక చెక్కు నాకు బహుమానించారు ఈ మొత్తాన్ని జీవితంలోనే వినియోగించడ మవుతుంది ఆస్తి కలిగి ఉండవద్దని గాంధీజీ తన అనుచరులందరికీ చెప్పి, తాచే ప్రమాణంస్వీకరింప చేశాడు నేను ప్రాథమికంగా ఒక రైతును గుజరాత్‌లోని రైతులకు నేను చేసిన ఉద్బోధనలే గుజరాత్ అభివృద్ధికి కారణమైనవి

"ఇండియా వ్యావసాయిక దేశం రైతులు తమకు అధికంగా ఉన్నదానిని పొరుగువారికిచ్చి, శాంతిత్యాగంచేస్తే వారు సుఖించగలరు"

ప్రభుత్వం విధించిన ధరలకు కాక అధిక ధాన్యాలు విక్రయించమని వారికి చెప్పేవారు దేశద్రోహులు"

"మనం స్వాతంత్ర్యం సముపార్జించుకున్న సమయానికి దేశంలో ధనంలేదు దేశ విభజన కారణంగా మన ఆర్థికవ్యవస్థ కూడా దెబ్బతిన్నదైనది. మన పొరుగు దేశాలలో కల్లోలం నెలకొన్న కారణంచేత దూరంగా ఉన్న దేశాలనుండి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొనవలసివచ్చింది

ప్రభుత్వమే అన్నిపనులు చేస్తుందని చాలమంది విశ్వాసం కంట్రోల్సువల్ల పరిశ్రమలు యజమానులుకూడా నిర్ధనులయ్యారు. మధ్యతరగతి ప్రజలలో నిరుద్యోగం అధికమైనది

"ఈనాడు దేశంలో ప్రజా ప్రభుత్వం నెలకొని ఉన్నది ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నది. ప్రభుత్వంలో ఉన్నవారు పాలను సవరించడానికి మనం కృషి చేయాలి కాని, ప్రభుత్వంతో పోరాడ కూడదు

"దేశంలోని అదినీతిని నిర్మూలించడంలో ప్రజలు కూడా తోడ్పడాలి గుజరాత్ ప్రజలు తమ విభిన్న ధర్మాన్ని నిర్వహిస్తారని ఆశిస్తున్నాను

ఆహారధాన్యాల కొరతను తీర్చడానికి క్రీ మున్షీ తనయావచ్ఛక్తితో కృషి చేస్తున్నాడు

మరికొలది సంవత్సరాలలో కొన్ని పెద్ద ప్రణాళికల కార్యాచరణ పూర్తిగాగలదు కానితో దేశంలో ఆహారధాన్యాల కొరత ఉండదు. ప్రజలు అంతవరకు కాలం గడుపుకోవాలి

ఆ మ్నాదాబాదు నగరం ప్రాచీనమయింది ప్రాచీనమైన వాటిని మనం పరంరక్షించుకోవాలి ఇక్కడి మజ్‌దూర్ మహాజనులు, మిల్లుయజమానులు సామరస్యంలో పనిచేసుకుంటున్నారు వారిని అనుసరించి శ్రమించినట్లయితే భవిష్యత్తు సుఖప్రదంగా ఉంటుంది

"గుజరాత్ ప్రజలు ఆహారధాన్యాలను ఎక్కువగా ఉత్పత్తి చేయాలి అక్రమంగా నిలువచేయకూడదు. పొరుగువారికి తోడ్పడాలి ఇదే మీకు నా సందేశం"

"ఇండియా స్వతంత్రం కావడంతో నా జీవితలక్ష్యం సఫలమైనది. ఇక స్వాతంత్ర్యాన్ని సుస్థిరంచేసుకొనవలసి ఉన్నది"

"టిబెట్ వంటి శాంతికాముక దేశం ప్రపంచంలో మరొకటిలేదు అయినా చైనా సైన్యాలు టిబెట్‌లో ప్రవేశించినవి హింసాత్మకమైన విధానాల పనిపరించే దేశాలు ఏ విధంగా ప్రవర్తిస్తాయో మనం చెప్పలేము అందువల్ల జాగ్రత్తగా ఉండి, ఆత్మరక్షణకు సంసిద్ధంగా ఉండాలి

దేశంలో స్థిరత్వం నెలకొన్నట్లయితే ఇతర చిక్కులను తొలగించుకొనవచ్చు దీనికి ప్రజలు కూడా ప్రభుత్వంతో సహకరించి కృషి చేయవలసి ఉన్నది.

సర్దార్ పటేల్‌కు శైత్యభారం

గతరాత్రి సర్దార్ పటేల్‌కు కొంచెంగా శైత్యభారం చేసింది నేటి ఉదయానికి తగ్గిపోయింది

పండితనెహ్రూ సందేశం

భారత ప్రధాని పండిత నెహ్రూ పంపిన సందేశంలో ఇలా ఉన్నది "నేటితో సర్దార్ పటేల్‌కు 75 సంవత్సరాలు నిండినవి ఈసమయంలో ఆయనపట్ల నా పూర్వ గౌరవాభిమానాలను తెలుపుతున్నాను. సర్దార్ పటేల్ పరమ అంతిమంగా దీర్ఘకాలం ప్రజాసేవ చేసినవారుఅవుతారు. ఇప్పటికి ఆయన దేశానికి అతిప్రధానమైన వ్యవహారాలను పడిపిస్తూ, గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తున్నాడు. ఆయన ఇదివిధంగా ఇంకా చాలసంవత్సరాలవరకు ఆరోగ్యంగా ఉండి దేశానికి సేవచేయాలని మనం ఆశిస్తున్నాము జాతీయోద్యమంలో ఆయనతో సన్నిహిత సంబంధం కలిగిఉండి, ఆయన పాలనపర్యంలో గడపిన ముప్పయి సంవత్సరాల చరిత్ర ఈనాడు నాకు తలపుకు వస్తున్నది. ఈకాలంలో ఎన్నో జయాపజయాలు, మహాసంఘటనలు జరిగినవి మేమందరము మహాపరీక్షలకు నిలువవలసి వచ్చింది. ఈ అగ్నిపరీక్షలకు నిలచి, భారత రాజకీయ రంగంలో ఆయన ఒక మహాశక్తి కలిగినదు ఈనాడు అసంఖ్యాక ప్రజానీకం ఆయనను తమకు మార్గదర్శకుడుగా గౌరవిస్తున్నారు"

పెకింగ్‌కు భారత ప్రభుత్వ 2 వ లేఖ

1-వ పేజీ తరువాయి

వర్గంవారు యీ సమూహాంవల్ల పరిస్థితిలో అనుకూలమైన మార్పేమీ రాలేదని అంటున్నారు టిబెట్‌పై సర్వాధిపత్యం చైనాదన్నవిషయం అందరూ ఒప్పుకొన్నదే ఈ విషయమై యెవరూ శంకించలేదు కాని టిబెట్ స్వపరిపాలనాధికార ప్రతిపత్తిని దృష్టిలో ఉంచుకొని, యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోండి అనిమాత్రమే చైనాను అర్థించడం జరిగింది

అదిగాక పెకింగ్ ప్రభుత్వం కోరికపైనే, టిబెట్ వ్యవహారాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనే నిమిత్తం ఢిల్లీలోని చైనా రాయబారితో తొలిసంప్రదింపులు సాగించుటకు, టిబెట్ ప్రతినిధివర్గం ఢిల్లీ వచ్చింది ప్రయాణానుమతి పత్రాలను యివ్వడంలో బ్రిటిష్ ప్రభుత్వం ఆలస్యం చేసినందున యీ ప్రతినిధివర్గం యిదివరకే పెకింగ్ చేరకుడం పడలేదు తొలిగా కమ్యూనిస్టు చైనా సమరపన్నాహాలు దండయాత్ర చేయడం జరిగింది

ఈ దండయాత్రపై భారతప్రభుత్వం, ఆశ్చర్య విచారాలను ప్రకటించడంలో అంతరార్థమేమిటో అధికారరీత్యా వివరించబడలేదు బహుశః వివరించడం జరుగకపోవచ్చు కాని చైనా భారతదేశముల భవిష్యత్సంబంధములలో మార్పుచేసుకోవలసి ఉంటుందని, విషయజ్ఞులైన పలువురు చెబుతున్నారు భారత ప్రభుత్వం నిర్దుష్టంగా దేనిని దర్శతిసుకోవాలన్నా, అది, టిబెట్‌లో సంభవించే పరిణామాలపైనా టిబెట్‌ను చైనా ఆక్రమించడంపైన పొరుగున ఉన్న భారత భూభాగంలో కలిగే ఫలితాలపైనా ఆధారపడి ఉంటుంది

లాసాకు చైనా రాయబారవర్గం

కాలింపాంగ్, అక్టోబరు 31: లాసా పరిసరాల్లో యెక్కడా సైనిక సంచలనం కన్పించడం లేదని, యింతకితమే వచ్చిన వ్యాపారస్థులు చెబుతున్నారని కాలింపాంగ్‌లోని పిటిఐ విలేఖరి వ్రాస్తున్నాడు

టిబెట్ మంత్రివర్గంలో పైకి కన్పించకపోయినా యిప్పటికే కొంతమార్పు వచ్చిందని పొంచక్ లామాపై అభిమానం= చూపే టిబెట్ అధికారవర్గం యీపాటికే పైచేయి అయి వుండవచ్చునని, ఒక వ్యాపారస్థుడన్నాడు రీజెంట్ తక్తా లింపోచీకి, కుంబం పొంచక్ లామా అనుయాయులకుఉన్న తిగా దా శాంతియుతంగా పరిష్కార మయ్యేటట్లు కన్పిస్తున్నదని, టిబెట్ సుస్థిరతను, మతి విషయకమైన ఐక్యతను కాపాడుకొనుటకు, తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే అభిలాష కన్పిస్తున్నదని యీయన చెప్పారు

కమ్యూనిస్టుచైనా రెండవ సైనికదళం యింకా దిగువ టిబెట్‌లో ప్రవేశించలేదని, యీ సైన్యం పొంచక్ లామా సేనలకు కాపుగా టిబెట్ తూర్పు సరిహద్దుల వెంబడి మోహరింపబడి ఉండవచ్చునని వ్యాపారస్థులు చెప్పారు.

"చైనాసైన్యాలు టిబెట్‌లో ప్రవేశించి ఉన్నట్లయితే, మేము మూటా ముల్లే సర్దుకొని యేదో తోవపట్టేవాళ్ళమేగాని, యిలా ఉన్న వ్యాపారానికి వచ్చిఉండేవాళ్ళము గాదు" అని ఒక వ్యాపారి అన్నాడు

కమ్యూనిస్టు చైనాప్రభుత్వం లాసాలోని టిబెట్ ప్రభుత్వంలో పరాసరి సంప్రదింపులు జరిగిస్తున్నట్లు కొన్నివార్తలు తెలుపుతున్నవి కాని యీవార్త ఇంకా ధృవపడలేదు

"దలైలామా రీజెంటుతో ముఖాముఖి సంప్రదింపులు జరిగే నిమిత్తం, ఎక్కడో నుంచి, చైనా రాయబార వర్గమొకటి లాసా రావచ్చునని, విశ్వసనీయమైన టిబెట్ అధికారి ఒకరు అన్నారు చైనా రాయబార వర్గాన్ని యిప్పుడు యథేచ్ఛగా రానిస్తారా అని అడుగగా, తగిన అధికార పత్రాలతో శాంతి సంకల్పంతో లాసా వెళ్లే చైనా ప్రతినిధి వర్గాన్ని యెవరు యెప్పుడు అటకాయించారు అని అన్నాడు. ఈ రాయబార వర్గానికి రక్షణగా చైనా సైన్యాలు గూడా వస్తేనో అని ప్రశ్నించగా, చైనా యింతిలుచుకొంటే అది చేయగలదు టిబెట్ చాలా చిన్న రొట్టె ముక్కలాంటిది ఈ ముక్కను వరకడానికి, రెండువైపులా జాగ్రత్తగా పదును పెట్టిన కత్తి యీరంగరకే తయారై ఉన్నది 1918 లో బ్రిటను చైనాటిబెటులు కుదుర్చుకొన్న ఒడంబడిక ప్రకారం లాసాలోని చైనా ప్రతినిధివర్గం తమకు అంగరక్షకుగా 300 మంది సైనికులను తెచ్చుకోవలసి ఉన్నది" అని యీయన చెప్పాడు.

చైనా టిబెటుల భవిష్యత్ సంబంధాల నిర్ణయం ఒక చిక్కు సమస్య ఒకవంక టిబెటు పై దండయాత్ర సాగుతున్నది యీ దండయాత్ర సాగించేది చైనా సయిన్యమైనా, పొంచక్ లామా సయిన్యాలయినా ఒకటే టిబెట్‌లో ప్రభుత్వాన్ని ప్రతిఘటించుటకు కుంబం పొంచక్ లామాను చేరదీసింది చైనా ప్రభుత్వమే గనుక, యీ సయిన్యాలు దండెత్తివచ్చినా లేదా యీమీలేదు చైనా టిబెట్ బ్రిటనులు ఒప్పందంలో ప్రధానంగా గమనించాల్సిన ఒక కాజు ఉన్నది ఈ క్లాజుప్రకారం టిబెట్ స్వపరిపాలనాధికారం గలిగి చైనాకు సామంతంగా ఉండడానికి అంగీకరించింది అంటే, రక్షణ విదేశాంగ వ్యవహారాలపై ఆధిపత్యం చైనాదేనని ఒప్పుకున్నది కాబట్టి, ఒకవైపున దండయాత్ర మరొకవైపున యీ ఒప్పందం ఉండేవల్ల చైనా నూరువలకు టిబెట్ తల ఒగ్గవలసిందేనని, అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

భారతప్రభుత్వ వైఖరి మారడానికి వీల్లేదు

న్యూయార్క్, అక్టోబరు 31" "కమ్యూనిస్టుచైనా సైన్యాలు టిబెట్‌ను ఆక్రమించుకొన్నప్పటికీ, భారత ప్రభుత్వం తన తాటస్థ్య వైఖరిని మార్చుకోవలేదు" అని అమెరికాలోని భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మి ప్రకటించింది

అఖిల పసిఫిక్ మహిళామండలి సభలో ప్రసంగిస్తూ, శ్రీమతి విజయలక్ష్మి యిలా అన్నది

పసిఫిక్‌లో జరిగిన సంఘటనలన్ని తూర్పుదృష్టంతోనే జరిగాయి అయినా శాంతియుతంగా పరిస్థితులన్నీ తేలిపోవాలనే మన అభిలాష ఈ సమయంలో మా ప్రభుత్వం చేతనైనంతా చేస్తూనే ఉన్నది ఆసియా పరిస్థితి ఒడుదుడుకులతో అస్థిరంగా ఉన్నంతవరకూ ప్రపంచానికి సుస్థిరత అంటూవుండదు శాంతి సాధనకే మా సర్వశక్తులూ వినియోగించి కృషి చేయదలచాము గనుక, మేము యే రాజ్యకూటమితోనైనా చేరడం సవ్యగాదు"

బ్రిటన్ వైఖరి

లండన్, అక్టోబరు 31 ఒకవంక యుద్ధాలాలు జరుగుతుండగానే బల ప్రయోగంతో టిబెట్‌ను వశపరచుకొనుటకు, చైనా ప్రభుత్వం పూనుకోవడం చాలా విచారకరమైన విషయం అని బ్రిటిష్ విదేశాంగశాఖోద్యోగి ఒకరన్నారు

టిబెటు స్వపరిపాలనా ప్రతిపత్తి భంగం లేకుండా, టిబెట్‌పై చైనా సర్వాధిపత్యము ఉండుట బ్రిటనుకు సమ్మతమేనని యీ ఉద్యోగి చెప్పాడు టిబెట్‌పై చైనా దండయాత్రకు సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం యింతవరకు, యే విధమైన చర్య తీసుకోనలేదు సంగతి సందర్భాలు కొంత వివరం గా తెలిస్తేగాని ప్రభుత్వం యేమీ ఆలోచించదని అధికారులద్వారా తెలుస్తున్నట్లు గ్లోబ్ విలేఖరి వ్రాస్తున్నాడు

టిబెట్ నుంచి యథార్థమైన విషయాలు ఆస్టేలండక్ చేరడంలేదు చైనా సేనల ఆకస్మిక దండయాత్ర మూలంగా, భారత ప్రభుత్వానికి కలిగిన ఆశ్చర్య విచారాలను బ్రిటిష్‌వారు పూర్తిగా అవగాహన చేసుకొన్నారు ఆసియా రాజకీయాలలో, భారత దేశపు పెద్దరికాన్ని గౌరవించి, మన్నిస్తున్నందున పండిట్ నెహ్రూతో పాటు, బ్రిటిష్ వర్గాలవారు గూడా టిబెట్‌పై చైనా దండయాత్రపట్ల ఆశ్చర్య విచారాలను ప్రకటిస్తున్నారు.

పైమ్యువ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి చేతుల్లో ఉత్తర కొరియన్లు ఓడిపోవడంవల్ల చైనా ప్రతిష్ఠకు తీరని దెబ్బ తగిలిందని, అందువల్ల టిబెట్‌పై దండయాత్ర చేయడం పోయిన ప్రతిష్ఠను సాధించుకొనుటకు రాజకీయంగా అవసరమని, కమ్యూనిస్టు చైనా భావించి ఉండవచ్చు"

"చైనా ప్రభుత్వం, భారత ప్రభుత్వాన్ని తిరస్కరించింది టిబెట్‌లో కమ్యూనిస్టు చైనా చర్య, ఢిల్లీలోతీవ్రసందలహాన్ని, ఆందోళనను కలిగించవచ్చును అని లండన్ టైమ్సు పత్రిక వ్రాసింది

"టిబెట్ విషయంలో పాశ్చాత్య ప్రపంచం చేయి కలిగించేమీ లేదు అయినా ఇండియా నిమిత్తమైనా పోరాడవలసి వస్తుంది" అని కన్సర్వేటివ్ డెయిలీ మెయిల్ వ్రాసింది"

మిగులు జిల్లాల పట్టణాల్లో నిర్బంధ పద్ధతి రేషనింగు

మద్రాసు ప్రభుత్వ యోచనలో ఉన్నదని గౌ॥ తిరుమలరావుగారి ప్రకటన

చెన్నపట్నం అక్టోబరు 31" మిగులు జిల్లాలలో నిర్బంధపు రేషనింగు పెట్టినట్లో, ఇప్పుడున్న ఇక్కట్టులు పోయినచో ఆ పద్ధతి అమలు చేయవచ్చును ఇది మద్రాసు ప్రభుత్వ యోచనలో ఉన్నది" అని భారత ప్రభుత్వ ఉపమంత్రి గౌ॥ మొసలికంటి తిరుమలరావుగారితో ఆంధ్రపత్రిక ప్రతినిధి విజయవాడ, ఏలూరు మున్నగుపట్టణాలలో ప్రజలుయీఅవస్థలదాటే మార్గం లేదా అని అడుగగా చెప్పిరి

ఈపట్టణములలో బియ్యం లేదన్న సమ్మదానికి వీలులేదనియు, ధాన్యసేకరణ చురుకుగా జరగుటలేదనియు, 'రైస్‌పూల్స్' గూడా సవ్యముగా వ్యవహరించుటలేదనియు, ఈ పరిస్థితులన్నిటినీ మార్చుటకు మద్రాసు ప్రభుత్వము తీసుకచర్య గైకొనగలదనియు భారత ప్రభుత్వంకూడా ప్రభుత్వ అంతస్థుడయ క్తమైన పలహా ఇవ్వగలదనియు ఆంధ్ర పత్రిక ప్రతినిధితో గౌ॥ తిరుమలరావుగారు తెలిపిరి

'రైస్ పూల్స్ సహజమైన మరణమునుపొందగలవు'

మద్రాసుప్రభుత్వ ఆహార కార్యదర్శి అభిప్రాయం

మిగులుజిల్లా పట్టణాలలో రేషనింగు గూర్చి తెలరోజుల్లో ఉత్తర్వులు

చెన్నపట్నం, నవంబరు 1 మిగులు జిల్లాల పట్టణాలలో నిర్బంధరేషనింగు పెటుటకు ప్రభుత్వము ఇంకా ఉత్తర్వులు జారీ చేయలేదు ఉత్తర్వులు జారీచేసినపుడు రైస్ పూల్స్ సహజమైన చావును పొందగలవు" అని సుబ్రహ్మణ్యప్రభుత్వ ఆహారకార్యదర్శి కుర్తాళింగంపిళ్లగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా తెలిపిరి ఈ సందర్భమున ఉత్తర్వులు తెలరోజులలోగా జారీ కాగలవనిరి

1946 47 సంవత్సరములలో ఈ పట్టణములలో రేషనింగు అమల్లో వుండెననియు, తర్వాతి కంట్రోలుర్గుతో ఆవిపోయెననియు 1948 లో పునఃకంట్రోళ్లుపెచ్చినప్పుడు మిగులు జిల్లాల పట్టణాలు మినహాయింపు బడెననియు పునఃవాటికి కూడా నిర్బంధరేషనింగు అమలు పచ్చుపందర్భమున ప్రభుత్వం ఉత్తర్వులు చేయగలదనిరి

మరికొన్ని ప్రశ్నలకు కార్యదర్శి సమాధానమిచ్చుచూ రైస్‌పూల్స్ కావలెననీ, కూడదనీ కూడా అనుకూల, ప్రతికూల విజ్ఞప్తులు ప్రభుత్వమునకు చేరినవనియు, భారతప్రభుత్వపక్షమున కూడా అభిప్రాయము నిలువడెననియు నిర్బంధరేషనింగు మిగులు పట్టణాలలో వచ్చినపుడు ఈ రైసుపూల్స్ సహజమైన చావును పొందగలవనిరి. ఇప్పటికిఇంకా ఉత్తర్వులు జారీకాలేదనిరి

కోయంబత్తూరులో లెవిపద్ధతి సుస్థిరంగా లేదందున నేటినుంచీ రద్దయినదనిరి

తో టిబెట్‌ను వశపరచుకొనుటకు, చైనా ప్రభుత్వం పూనుకోవడం చాలా విచారకరమైన విషయం అని బ్రిటిష్ విదేశాంగశాఖోద్యోగి ఒకరన్నారు

టిబెటు స్వపరిపాలనా ప్రతిపత్తి భంగం లేకుండా, టిబెట్‌పై చైనా సర్వాధిపత్యము ఉండుట బ్రిటనుకు సమ్మతమేనని యీ ఉద్యోగి చెప్పాడు టిబెట్‌పై చైనా దండయాత్రకు సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం యింతవరకు, యే విధమైన చర్య తీసుకోనలేదు సంగతి సందర్భాలు కొంత వివరం గా తెలిస్తేగాని ప్రభుత్వం యేమీ ఆలోచించదని అధికారులద్వారా తెలుస్తున్నట్లు గ్లోబ్ విలేఖరి వ్రాస్తున్నాడు

టిబెట్ నుంచి యథార్థమైన విషయాలు ఆస్టేలండక్ చేరడంలేదు చైనా సేనల ఆకస్మిక దండయాత్ర మూలంగా, భారత ప్రభుత్వానికి కలిగిన ఆశ్చర్య విచారాలను బ్రిటిష్‌వారు పూర్తిగా అవగాహన చేసుకొన్నారు ఆసియా రాజకీయాలలో, భారత దేశపు పెద్దరికాన్ని గౌరవించి, మన్నిస్తున్నందున పండిట్ నెహ్రూతో పాటు, బ్రిటిష్ వర్గాలవారు గూడా టిబెట్‌పై చైనా దండయాత్రపట్ల ఆశ్చర్య విచారాలను ప్రకటిస్తున్నారు.

పైమ్యువ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి చేతుల్లో ఉత్తర కొరియన్లు ఓడిపోవడంవల్ల చైనా ప్రతిష్ఠకు తీరని దెబ్బ తగిలిందని, అందువల్ల టిబెట్‌పై దండయాత్ర చేయడం పోయిన ప్రతిష్ఠను సాధించుకొనుటకు రాజకీయంగా అవసరమని, కమ్యూనిస్టు చైనా భావించి ఉండవచ్చు"

"చైనా ప్రభుత్వం, భారత ప్రభుత్వాన్ని తిరస్కరించింది టిబెట్‌లో కమ్యూనిస్టు చైనా చర్య, ఢిల్లీలోతీవ్రసందలహాన్ని, ఆందోళనను కలిగించవచ్చును అని లండన్ టైమ్సు పత్రిక వ్రాసింది

"టిబెట్ విషయంలో పాశ్చాత్య ప్రపంచం చేయి కలిగించేమీ లేదు అయినా ఇండియా నిమిత్తమైనా పోరాడవలసి వస్తుంది" అని కన్సర్వేటివ్ డెయిలీ మెయిల్ వ్రాసింది"

'పీపైసంతత్వరలో 'మహా గుజరాత్' స్థాపిస్తాము'

అహమ్మదాబాద్‌లో పటేల్ ప్రకటన

అహమదాబాద్, నవంబరు 1 సౌరాష్ట్ర కచ్ మొదలైన ప్రాంతాలన్నిటితోనూ కలిపి గుజరాత్ అంతటికీ కలిపి ఒక విశ్వవిద్యాలయం ఉండాలి ఇప్పుడుంచ్చిన సౌరాష్ట్రాలు తాత్కాలికంగా చేరుగా ఉన్నప్పటికీ అనియంగా ఎక్కువరోజులు ఉండిపోవు సౌహార్దమైనంతత్వరలో వీటన్నిటినీ కలిపి 'మహా గుజరాత్' ని స్థాపించటానికి నేను ప్రయత్నిస్తున్నాను ఈ లోపుగా మహాగుజరాత్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచటంలో మనం ఆలస్యం చేయకూడదు" అని భారత ఉపప్రధాని సర్దార్ పటేల్ నేడిక్కడ గుజరాత్ విశ్వవిద్యాలయానికి శంఖుస్థాపన చేస్తూ హెచ్చరించాడు

అహమదాబాద్ వస్త్ర పరిశ్రమతువారి పరిశోధన కేంద్రానికికూడా ఆయన శంఖుస్థాపన చేశాడు.

ఈ సందర్భంలో జరిగిన ఒక పెద్దసభలో ఆయన యీ కిందివిధంగా ఉపన్యసించాడు —

"80 సంగల కిందట గుజరాత్ విద్యాపీఠానికి శంఖుస్థాపనచేసి, ఇప్పుడు గుజరాత్ విశ్వవిద్యాలయానికి శంఖుస్థాపన చేస్తున్నందుకు నే సంతో షంతో షిస్తున్నాను గుజరాత్ విద్యాపీఠంస్థాపనలో గాంధిమహాత్ముని ఆశయం స్వాతంత్ర్య ప్రాప్తితో సఫలమయింది. గ్రామాలకూ, పట్టణాలకుగల విశేషాలను తొలగించేటుగా ఈ విశ్వవిద్యాలయం విద్యాబోధచేయాలి

విదేశభాషలో విద్యాబోధనంవల్ల మనకు కలిగినఆటంకాలు ఈ విశ్వవిద్యాలయంలో పోవాలి అయితే జాతీయభాషకు కూడా స్థానం వుండాలి

జి వి మవ్లాంకర్ (కేంద్రపార్లమెంటు అధ్యక్షుడు), కస్తూర్భాయ్ లాల్భాయ్ (ప్రసిద్ధపారిశ్రామికుడు) ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు ఎంతో తోడ్పడ్డారు

విజయవాడలో బియ్యం ఇబ్బంది

జిల్లా సప్లయి అధికారి ధోరణి విమర్శ

విజయవాడ, అక్టోబరు 31 నిన్నరాత్రి కొత్తపేటలో వర్రికొండలరావు గారి అధ్వర్యంలో ఒకబహిరంగసభ జరిగెను పిల్లా వెంకటరత్నకవిగారు బియ్యం దొరకక ప్రజలు పడుతున్న బాధలు వివరించి దీనికి జిల్లా సప్లయి అధికారి ధోరణే కారణమని తీవ్రముగ విమర్శించిరి ప్రజలీనాడు బస్తాధాన్యం రూ 85/- లకు కొనవలసి వస్తున్నదనీ ఈ ఇబ్బంది పోగొట్టేందుకు సర్దార్ మరుపిళ్ళ చెట్టగారి శాయకత్వాన ప్రభుత్వంగద్దెపై రాయబారం నడపవలసినదనీ అనిరి.

వచ్చేపంట ఆహారధాన్యాల ధరలు మారవా?

1947 స్థాయికి తగ్గింపుకి కొన్ని రాష్ట్రాల విముఖత

న్యూఢిల్లీ, నవంబర్ 1: వచ్చే పంట ఆహారధాన్యాల ధరలు ((ప్రభుత్వసేకరణధరలు) ఏమేమూరవని తెలుస్తున్నది.

ఆహారధాన్యాల ధరలను 1947 స్థాయికి తగ్గించి, అక్కడనిలకడగా ఉంచాలని ప్రభుత్వంమొదట ఉద్దేశించింది. కాని బొంబాయి మధ్యభారత్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వాలు దీనిని తీవ్రంగా ప్రతిఘటించగా, కేంద్ర మంత్రివర్గపు ఆర్థికకమిటీ ఈ విషయమై రాష్ట్ర ఆహార మంత్రులతో చర్చించినట్లు తెలుస్తున్నది రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు సమంజసంగానే ఉన్నట్లు భారతప్రభుత్వం గమనించినదని, నిన్న ఆర్థిక మంత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది

అందువల్ల నే వచ్చే పంట ధరలను మార్చరాదని ప్రభుత్వం నిశ్చయించింది.

ఉత్తరకొరియన్ల తీవ్రప్రతిఘటన

సరిహద్దుకు 20 మైళ్ళలో అమెరికన్ సైన్యం

టోక్యో, నవంబర్ 1: మిత్రరాజ్యాల సేనలు అంతకంతకీ మంచూరియా సరిహద్దువైపుకి నెట్టుకునిపోతున్న ఉత్తరకొరియన్ సేనలు ఈవేళ యుద్ధరంగం అంతటా ప్రతిఘటనను తీవ్రతరంచేసి ఎదురుదెబ్బ కొడుతున్నవి తీరం వెంబడి 24 గంటలలో మెట్లు దూసుకునిపోయి, సరిహద్దులకు 20 మైళ్లదూరానికి వెళ్లిన అమెరికన్ 24 వ పదాతిదళం జరిపిన నిలువరించినట్లూ కొరియన్ కమ్యూనిస్టులు తీవ్రంగా ఎదురుదాడులు జరిపి నిలవరించినట్లూ కొరియన్ వర్తమానాలు వస్తున్నవి

తీరానికి సమీపరంగంలో పోరాడుతున్న 4 దక్షిణకొరియన్ డివిజన్‌లు తీవ్రప్రతిఘటనను ఎదుర్కొంటున్నవి. అయితే బాగా దెబ్బతిన్నవన్న వార్తలు కానవి అమెరికన్ తిన సైన్యానికి ఒక ఉద్య

వెయ్యిరూపాయిలు పొందండి

ఉచితముగా అర్జించుటే మీకు రూపాయిలు పొందగలుగుట కేవలం ఈ చిరునామాకి వ్రాయండి Calico Silk Co Post Box 106, Calcutta 1.

కావలెను

1950 ఇండియన్ సేవికి అర్టిఫైసెర్ అప్రెంటిసుల రిక్రూటుమెంటు

ఇంజన్ రూం అర్టిఫైసర్సు, మిస్ రైట్ అర్టిఫైసర్సు ఎలెక్ట్రికల్ అర్టిఫైసర్లు అర్మామెంట్స్ అర్టిఫైసర్లు, ఎయిర్ క్రాఫ్ట్ అర్టిఫైసర్లు, ఎలెక్ట్రికల్ అర్టిఫైసర్లు (ఎయిర్) రేడియో ఎలెక్ట్రికల్ అర్టిఫైసర్సు (ఎయిర్) ఉద్యోగములలో ఖాళీలను పూర్తి చేయుటకు ఇండియన్ నేవీకి ఇండియన్ నేవీపోర్ట్ ఎస్టాబ్లిషు మెంట్లలో 4 సంవత్సరాలు పైయినంగు అయిన తరువాత అర్టిఫైసర్ అప్రెంటిసులు కావలెను. ఒక సంవత్సరం పైయినంగు అయినతరువాత బ్రాంచీలకు సెలెక్షను చేయబడును

ఇండియా అంతటను, వివిధ పత్రికలు ఇంగ్లీషు, తెలుగులు, జనరల్ పైన్సు గురు పోటీపరీక్ష జరుపబడును.

వయోపరిమితి

అభ్యర్థులు పుట్టినదినము 1933 ఆగస్టు 1 వ తేదీకి, 1936 ఫిబ్రవరి 1 వ తేదీకి, రెండు తేదీలు సహా, మధ్య యుండవలెను.

శరీర ప్రమాణములు

పురుషులు కొలతలు విసువ విధముగా నుండవలెను:

ఎత్తు 5 అడుగులు, మీరకూడని 29 అంగుళములు, బరువు 94 పౌండ్లు. మామూలు ప్రమాణంగల నేత్రదృష్టి అత్యవసరము కళ్లద్దాలు పెట్టుకొనగూడదు. ప్రపంచంలో భాగమున పైన పనిచేయుటకు అభ్యర్థులు మిగిలిన విషయములలోను తగియుండవలెను

అర్హతలు.

అభ్యర్థులు యితర సబ్జెక్టులతోపాటు యాత్మ, లెక్కలతో మాట్రిక్యులేషన్ గాని లేదా సమానమైన పరీక్షగాని ప్యాసై ప్రభుత్వాధీన పాఠశాలలో చదువుతున్నారు.

అభ్యర్థుల రూపము

ఆసక్తిగల అభ్యర్థులు పోటీపరీక్షకు హాజరగుటకు జట్టుగుతింపబడుటకు ముందు, లిఖిత పూర్వకముగా తమ తండ్రుల అంగీకారం పొందవలెను.

వేతనము

లేదు, కళ, స్థలం యితర తక్కిన్లు కూటింగు ఆఫీసరులలో ఎవరినుండి తెలిసికొనవచ్చును

ర్, అంబాలా, అజ్మీర్, పాట్నా, కలకత్తా పూనా, నాగపూర్, బెంగుళూరు,

శ్రీకాకుళం జిల్లా ఆహార పరిస్థితి

కాంగ్రెసు పెద్దలతో జిల్లా కలెక్టరు చర్చ

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

శ్రీకాకుళం అక్టోబరు 30: నిన్న ఈ జిల్లా కలెక్టరు మేజర్ అహమ్మద్ గారి అధ్యక్షతన జిల్లా రాజకీయ బాధితుల సహాయ సంఘ సమావేశం జరిగింది. ముగ్గురు సభ్యులు హాజరైనారు 60, 90 మంది రాజకీయ బాధితులు కూడ వచ్చారు.

నుయూరు 30 మంది రాజకీయ బాధితులకు శ్రీకాకుళం, చీపురుపల్లి, ఇచ్ఛాపురం తాలూకాలలోని భూములు మంజూరు చేశారు

రాజకీయ బాధితులకు భూములను యివ్వడములో వ్యవసాయమునకు పనికివచ్చునని, నిర్దేశించిన బంజరు భూములను రెవిన్యూ డిపార్టుమెంటువారు జాబితా లు సిద్ధంచేసి యున్నారని, రాజకీయబాధితులు కోరిన సంబరుగల భూములు యివ్వనీలేని పక్షమందు, తామిచ్చునవి స్వీకరించాలని కలెక్టరు గారు తెలిపారు సాధ్యమైనంతమటుకు అయాతాలూకాలవారికి వారివారి తాలూకాలలోనూ, లేనిపుడు ప్రక్కతాలూకాలలోనే యిస్తామన్నారు

కలెక్టరుకు మెమొరాండం

ఈ నెల 28-న జరిగిన అహారమహాసభ తీర్మానాలను, నాటి సభాధ్యక్షుడు యం వి రామమూర్తిపంతులు గారు జిల్లా కలెక్టరు గారికి సమర్పించారు దానితోపాటు ఒక మెమొరాండంకూడా యిచ్చారు. కలెక్టరు గారు సమరు 8 గంటలసేపు ఆహారసమస్యను గురించి జిల్లా కాంగ్రెసు నాయకులతో చర్చించారు.

"కరువు, కరువు ఈ జిల్లా వైపులా రెచ్చిపోట్టడం మామూలుగా కరువు నివారణ కాదు పల్ల బజారు లంతగొండితిరగం నిర్మాలంకాలు. జాపు సంతికంపకి రిపోర్టులు ఎన్నో, అధికారులు ముఖ్యంగా ఆహార సప్లై ఉద్యోగులమీద వస్తున్నాయి - ఇన్ని విషయాలు ప్రజాసేవ జారు యెవరో తెలుసుకోవడం కాకున్నది స్వయంగావచ్చి ఫిర్యాదు చేసుకుంటే విలుండగా యీ పద్ధతి యీ జిల్లాలో కనిపిస్తోంది. ఏ ప్రయోగినీ, జబర్దస్తీగాను, ప్రజలకి బాధకరంగానూ పనిచేయ విలులేదని హామీ యిస్తున్నాను అట్లు జరిగిన వారిపై తనవర్గ తీసుకొనబడి వారి విధిగూడ కాని పూరికి సామరస్యం మీద జరిగినట్లే కార్యకలాపాలు పదేపదే చర్చించుటకు యింటర్వ్యూల మొచ్చుగా కోరడం కాలం వృధా పుర్చడమే మీ రెంతగా బాధపడుతున్నారో అహార విషయంలో నేనున్ను అంతబాధ పడుతున్నాను. నవంబరు 7 తేదీ వంకు జిల్లాకు పరిపోవు బియ్యం, 2 మాసాల పర్యంతం గోధుమలు 2 మాసాల సరకూ చోళ్లు వున్నవి అన్నారు పట్నంలో ఒకపోరకంచే బియ్యం యిస్తున్నారని వాటిని పరాంకుశం వెంకట రంగనాథం గారు చూపించారు పంచదార కార్డుల మీద యీ తేదీ సరికిన్నీ యివ్వలేదని కూడా చెప్పారు

యం వి. రామమూర్తి గారు పార్వతీపురం తాలూకాలో కొందరకు 8 ఔన్సులు కొందరకు 1½ ఔన్సులు బియ్యం ముట్టుచున్నాయని పార్వతీపురంలో 6 ఔన్సులు రేషన్ పూర్తిగా యివ్వలేదనీ బి రకంకమద కార్డులు, జిల్లాలో యివ్వడం లేదనీ పాతి పట్నం తాలూకాలో రూరల్ డిపోలో లేదనీ చీపురుపల్లి తాలూకాలో రేషన్ దుకాణాల్లో బియ్యం పంపకం బహు అన్యాయంగా జరుగుతోందన్న రిపోర్టులకు దర్యాప్తులు చేసినా ధాన్యనేకరణ చేసిన దగ్గరే కర్మాగారి చేశారని చెప్పారు నిర్బంధంగా పట్టి ప్రాహ్యారు పెంటు చేయరనీ, మిగులు కనిపించినపుడే ప్రాహ్యారు చేయమని వుద్యోగులకు ఘర్మానా యిచ్చామనీ, అట్లు చేయనపుడు ప్రాత మూలకంగా ఫిర్యాదులు యిస్తే విచారణచేసి చర్య తీసుకుంటా నీ కలెక్టరు గారన్నారు (స్వ వి)

గుంటూరులో బియ్యానికి ఇబ్బంది

వారానికి శేరు మాత్రమే ఇవ్వాలని ఉత్తరువు

గుంటూరు, అక్టోబరు 30 ఇక్కడ వారానికి ఒక శేరుబియ్యము మాత్రమే యిచ్చుటకు తాలూకా సప్లయి ఆఫీసరు ఉత్తరువులు జారీ చేసినట్లు తెలుస్తున్నది మిగిలిన దానికి గోధుమ జొన్న మొదలయినవి సక్రమంగాను యిచ్చుటలేదు చీకటి బజారులో శేరు రూపాయి చొప్పున కావలసినన్ని బియ్యము దొరుకుతున్నవి యింత ఖరీదు భరించలేక యింతకాలము రేషను సాధులున్నట్టు తిరగలేక యితరత్రబియ్యం కొనుక్కుంటూ కాలక్షేపం చేస్తున్న సామాన్యగృహస్థుల సేకులు యిప్పుడు బియ్యము కార్డులకు తొందరపడుతున్నారు

ఈ పట్టణంలో హోలుసేలర్లను తీసివేసి చిల్లరబియ్యపు గుణాణదార్ల 'పూల్' ద్వారా బియ్యపు పంపిణీ విధానం ప్రవేశపెట్టటంవల్ల దుకాణాదార్ల కార్డులున్న వారికి వీలైనంతసరకూ యే లోపం లేకుండా బియ్యము అమ్ముటకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. రేటు రు. 2 కి చొప్పున పరమ్ముతున్నారు. స్వ వి

కృష్ణాజిల్లాలో ఆహారస్థితి

జిల్లా ఆహార సంఘ సమావేశంలో కలెక్టరు నాయక్ వివరణ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, అక్టోబర్ 30 కృష్ణాజిల్లాకు గడ్డురోజులు వచ్చకపడ్డట్టే, బసంగిసంటలచ్చింది అప్పటికే 2200 బస్తాలు బసంగినివేకరించాం 950 టన్నులబియ్యాన్ని ఇంకా దిగుమతి చేసుకోబోతున్నాం పెద్దపంటలచేతలోపుగా బియ్యాటన్నుల బసంగినేకరణ చేసుకోగలమనే ధైర్యంఉంది అని కలెక్టర్ పి యం. నాయక్ గారు పేటిఉదయం జిల్లా ఆహారసంఘం సమావేశంలో తెల్పారు.

అప్పుడప్పుడు విజయవాడ, బందరులలో బియ్యంలేకుండా పోయినమాట నిజమేనని ఇంకా ఒక్క నాలుగు వేల టన్నుల బియ్యం నేకరించి ఉన్నట్లుంటే ఇట్టి తెడదవచ్చిపడేది కాదని కలెక్టరుగారన్నారు తీరా నాలుగు వేలటన్నులే లోటుఅని తేలింది 950 టన్నుల బియ్యం ఈ మిగులుజిల్లాకు దిగుమతిచేసుకోవలసివచ్చింది. ఇంకా 950 టన్నులబియ్యం దిగుమతికానున్నాయి వీటికి బసంగిలో దైతే, డిశంబరుమధ్యదాకా లాగేయవచ్చువన్నారు నాయక్ గారు

అనధికార సహకారలోపం

క్రిందటివేడు ఎక్కువ నేకరింపగలమని అధికారులు తప్పులెక్కలు చేసినట్లు కొందరు అక్షేపిస్తున్నారనీ, కాని పెద్దలుమనకొని తిరిగేవారు నేకరణలో సహకరించలేదనీ అన్నారు గ్రామాల్లో యింకాపాలాధాన్యం ఉన్నదనీ బ్లాక్‌మార్కెట్ జరుగుతోందనీ అన్నారు. అయితా పాతబకాయిలను తిరిగి నేకరించమనీ, బసంగిసమాయంతో కొంతగడువు పుగలమనీ అన్నారు

కైకలూరులో, బసంగిపండించే రైతులకు అప్పజే "ఇ" ఫారాలిస్తున్నారట.

"ఇ" ఫారంలో చెప్పనంత ధాన్యాన్ని వెంటనే ఇవ్వాలబాధ్యత అని ఒకరు అడిగగా, అవి "ఇ" ఫారాలుకావనీ! "మీరు ఇంత ఇవ్వాల్సివస్తారు అని లెక్క వేశాము" అని తెలియజేయటంమాత్రమేనని కలెక్టరుగారన్నారు

పేటబాపయ్యగారు - గ్రామాల్లోధాన్యాన్ని మిగల్చకుండా, పరాసరి పట్నాలకు లాక్కెడితే పనిపాటలవారికి గడిచేదెట్లాగనీ

కలెక్టరు -గ్రామాలలో చాలా మిగిలి ఉంది లేకుంటే బ్లాక్‌మార్కెట్ ఎట్లు నడుస్తోందంటారు?

బాపయ్యగారు -అయితే బ్లాక్‌మార్కెట్ చేసే తాహతుకలవారిని శిక్షించండి నేను వీదవారిసంగతి మాటలాడుతున్నాను పోనీ, బ్లాక్‌మార్కెట్‌లో వీదిలు కొనుక్కొని తెచ్చుకుంటుంటే-ఆ మాటల్ని అధికారులు లాగుకొంటున్నారుకదా

కలెక్టరు పరే-గ్రామాలలో ధాన్యాన్ని ఉంచేటందుకు ప్రయత్నిస్తాం

డి పంజీవరావు- నూజివీడుపట్నంలో వారంరోజులుగా బియ్యం ఇవ్వటంలేదు - కొరలు ఇస్తున్నారు

కలెక్టరు - మాదాం-అదే చూస్తున్నాం రాబోతున్న బియ్యం-సంగతి తెల్పాను ప్రస్తుతము 4500 బస్తాల గోధుమలు, 2500 బస్తాల మిలోకూడా మన జిల్లాలో నిలవ ఉంది. ధైర్యంగానే గడిపివెయ్యవచ్చు

గుత్తవ్యాపారం

తర్వాత అన్ని రాజమన్నారుగారు నందిగామతాలూకా, పైలవరం ఫిర్కాలలో ఇంతవరకు కృష్ణాజిల్లా కోపరేటివ్ సెంట్రల్ స్టోర్సువారు మరికొందరు వ్యాపారులు, ధాన్యనేకరణ చేసేఅధికారం పొందిఉన్నారనీ సోర్సువారు నూటికి 30 వంతులు, ఇతరులు 70 వంతులు నేకరిస్తున్నారనీ, ఇకనుంచి, స్టోర్సువారే నూటికి 70 వంతులు నేకరించేలాగున అనుమతించాలని ఒకతీర్మానం ద్వారా కోరారు స్టోర్సువారు తమడిపోలను పెట్టే చోట ఇతర వర్తకులకు అట్టిడిపోలను పెట్టే వీలుఉండరాదని కూడా తీర్మానంలో కోరారు తీర్మానం ఆమోదింపబడింది

ఎరువుల పంపిణీ

మంధా సోమయ్యగారు (జిల్లావ్యవసాయ శాఖాధికారి) ఎరువుల పంపిణీన గూర్చి మాట్లాడుతూ, ఈఏడు ప్రారంభించిన కొత్త పద్ధతి ప్రకారం దాదాపు రూ 9½ లక్షల ఎరువు (సూపర్ ఫాస్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్) అవనిగడ్డ బందరు, గుడివాడ గన్నవరం విజయవాడ కైకలూరు తాలూకాలలో మాగాణి భూములకోసం పంపిణీ అయిందన్నారు సూపర్ ఫాస్ఫేట్‌ను దుక్కిలోనే వేయటంవంచిది మొక్క ఒకనెలపైగా సూపర్ ఎరువును జీరించుకో గల్గుతుంది అమ్మోనియం సల్ఫేట్‌ను, కంకి ఈనేటప్పుడు కూడా వేయవచ్చు అన్నారు

ఒకరు —గుడివాడ తాలూకాలో ఎరువు వేయటంవల్ల పంట జాలినమయింది

సోమయ్యగారు అది ఎక్కువగా ఎరువు వేయటంవల్ల మొక్కలు వాలిపోవటం మొత్తంమీద ఎరువులు బాగానే పనిచేస్తున్నటు వార్తలు వస్తున్నయి అయితే గన్నవరం విజయవాడ తాలూకాల్లో గొల్లభామలు పంటలను తినేస్తున్నయి దీనికొక మందుగాను వ్యవసాయ శాఖవారు సప్లయి చేస్తున్నారు గొల్లభామలవల్ల, అననకూల వాతావరణం వల్ల కొంతపంట నష్టం కావచ్చు

కాకాని వెంకటరత్నంగారు —పదిరోజులుక్రిందట దాదాపు వర్షం అవసరం బాగా కనపడింది. సమయానికి వర్షం రాలేదు తీరా ఇప్పుడు కురిస్తే, పంట పట్టపడుతుంది.

ట్రాక్టర్ల (మరబాగట్లు) మీద ఇర్వరాగా అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారు, మరబాగళ్ళ మరమ్మతు తెలిసినవారు గాని, విడిభాగాలు గాని—జిల్లాలో లభ్యం కావటంలేదనీ పడిపేవారూ లేరనీ, అన్నారు ప్రభుత్వంవారి మరబాగళ్లే, చాలా భాగం మూలపడి ఉన్నాయన్నారు.

అప్పైన-వల్లూరిపాలెం దగ్గర "ఏనుగకోడు" పరిశ్రమ త్రవ్వాలనీ, రైతులు అక్కడ దాదాపు పలవైపేలు నేకరించి ఇస్తారని కాకాని వెంకటరత్నంగారు తెల్పారు. ఈ మధ్యన కాలవను త్రవ్వితే పంటకూడా అభివృద్ధి అవుతుందన్నారు. అధికారులు అకాలవ పరిశోధనలో ఉన్నదన్నారు

నేటి ఆహారసంఘ సమావేశానికి సభాభవనంలో కొందరు ఆహ్వాత సభ్యులు వచ్చారు కాపన సభ్యులు ఎవ్వరూ రాలేదు వీరిలో కొందరు ఏ నాడూ వచ్చి ఎరగరట

జగ్గయ్యపేటలో బియ్యం బస్తా రూ. 10/- లు

పండ్లువగైరా బియ్యానికి అమ్మేవారివద్దబియ్యం జప్తు

జగ్గయ్యపేట అక్టోబర్ 29 ఈగ్రామంలో పోయినవారం పూర్తిగా రేషన్ పావులు కటి వేసినారు యీ వారము ప్రతిశాపుకు 4 జొన్న బస్తాలు 2 కోర బస్తాలు యిచ్చెదరని తెలియుచున్నది. చీకటి బజారులో బియ్యం బస్తా రూ 110/-లు అమ్ముచున్నారు బియ్యం కొరకు ప్రజలు నానాబాధ పడుచున్నారు

యట్టి పరిస్థితిలో 28 సాయంత్రం 6 గంటలకు గ్రామస్థులు చుట్టుప్రక్కల గ్రామాలలో అమ్ముకొని ఆ బియ్యం (88 మానికలు) తెచ్చుకొంటూ వుండగా పందిగాను పోలీసువారు వత్సవాయి లింగాల మధ్య రోడ్డుమీద పట్టుకొని స్వాధీన పరచుకున్నట్లు తెలిసిందని వారు యీరోజు తహశీల్దారు గారితో చెప్పుకున్నారు. పందిగాను తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు గారికిని వారిద్వారా తహశీల్దారు గారికిన్ని పిటీషనులు పెట్టుకొన్నారు. పల్లె ప్రాంతములో పండ్లు కూరలు బియ్యం లోన్నలకు అమ్ముకొనుట అవాదిగా వస్తూయున్నది తిండిలేక మాడుచున్న బీద, కూలీ జనులను ప్రభుత్వోద్యోగులు ఇట్లా బాధించుట అందరికీ వింతగా వున్నది (స్వ వి)

ఒంగోలు తాలూకాలో చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు

గురవారెడ్డిపాలెం గ్రామాభ్యుదయ సంఘ చర్చలు

ఒంగోలు, అక్టోబరు 30 గురవారెడ్డి పాలెం గ్రామాభ్యుదయ సంఘ సమావేశం గుంటూరు జిల్లాకలెక్టరు ఏ అరుల్ రాజు గారి అధ్యక్షతన ఏడుగుండ్లపాడు గ్రామంలో 27వ జరిగింది చీమకుర్తిలో రూ 25000/- పెట్టుబడితో బహు ప్రయోజన సహకారసంఘం స్థాపించేవిషయమై చర్చించారు రుద్రవరంలో రూ 10,500/- పెట్టుబడితో ఒక తేటాక అభివృద్ధి సహకార సంఘాన్ని స్థాపించే విషయంలో కూడా ఆలోచనలు జరిగినవి ఈ పథకం మూలంగా 288 ఎకరాల భూమికి నీటివసతి యేర్పడుతుందనీ, ఇంగలేరువాగుకు పెదతేలపాడు, సంతనూతలపాడు మైనంపాడు, ఎండూరు చెరువులలోకి మరల్చి, రామచంద్రపురంవద్ద నుంచి ముద్దు లూరు చెరువులోకి, మూసివేసికి ఒక కాలువను త్రవ్వితే 400 ఎకరాల భూమి మాగాణి కాగలదనీ అంచనాలు వేశారు ఇప్పటికప్పుడే గ్రామస్థులు రు 25 000/ల పెట్టుబడి ధనాన్ని పోగుచేసి వున్నందున ఈ సహకారసంఘాన్ని సత్వరం స్థాపించాలని బాపట్ల సహకారసంఘాల డిప్యూటి రిజిస్ట్రారుగారు అన్నారు ప్రాథమిక అందనాలు వేయమనీ, తాలూకా అభివృద్ధి సహకారసంఘాల స్థాపనకై ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపమని అసిస్టెంటు ఇంజనీరును కోరారు

ఏడుగుండ్ల పాలెంలో కనకసుందరం స్మారకభవనం గ్రంథాలయ నిర్మాణానికి గ్రామస్థులు యిచ్చిన విరాళాల వివరాలు మండవ వెంకటేశ్వర్లుగారు తెలియచేస్తూ, గ్రామస్థులవద్ద నుండి పోగుచేసిన ఆ మొత్తానికి ఎరియైన విరాళాన్ని యివ్వమని ప్రభుత్వాన్ని కోరారు

పశు అభివృద్ధి ప్రణాళికను ఈ యేడు ఇక్కడ అమలుజరిపే సందర్భంలో ఆంబోతులను, పాలిచ్చే పశువులను, బొమ్మగొర్రెలను అధికంగా పెంచాలని సూచించారాగ

గ్రామపునర్నిర్మాణం జరుపుతున్న ప్రాంతంలో పిల్లలన్ని విద్యాశాలలను ఏర్పాటు చేస్తారని, గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షుడు బుర్రి రాజయ్యగారు వాగ్దానము చేశారు స్వ వి.

రాష్ట్రవార్తలు

రేపల్లె

ఈ తాలూకా పనకబడిన జాతుల సంఘ కార్యకర్తలు అక్టోబరు 28 న జొలిగేరాజులు గారి అధ్యక్షతన సమావేశమైనారు సిద్ధాబత్తుని దుర్గయ్య కొనకల భాస్కరరావు, అన్నం అదిజారాయణ గారలు ఉపన్యసించారు ఈ పట్టణంలో మహాసభను ఏర్పాటు చేయదానికి నిశ్చయించి, సిద్ధాబత్తుని దుర్గయ్యగారు అధ్యక్షుడుగాను, వాలిపర్తి కోటయ్యగారు కార్యదర్శిగాను, జొలిగేరాజులుగారు కోశాధికారిగను, మరి 16 మంది సభ్యులుగాను గల ఒక ఆహ్వానసంఘాన్ని ఎన్నుకొన్నారు.

చిత్తూరు

చిత్తూరుజిల్లా తిపాలా జనానల, క్రింది తరగతి గుమస్తాల సంఘ వార్షికోత్సవము అక్టోబరు 29 న కె రామస్వామి అయ్యంగారి అధ్యక్షతన జరిగింది సభలో టి ఎన్ రామానుజంగారు ప్రసంగించారు ఉద్యోగాలలోని యిక్కట్టులు జీతభత్తుల కొరతలను గురించి తీర్మానాలు చేశారు.

బందరు

గిలకలదిండిలోని హిందు కార్మిక సంఘంవారు 28 న పమ్మెలు రామబ్రహ్మంగారి అధ్యక్షతన సమావేశమైనారు ఉప్పుటేరు సముద్రపు పాయలో వలలు పన్ని చేపలు పట్టేందుకు జాలర్లులకు శాశ్వతలీజు అనుమతి నిచ్చిన కాప్టిపోర్టు ఆఫీసరు గారికి తమ కృతజ్ఞతను వెల్లడించారు

అమలాపురం

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కళాపం కట్రావుగారు ఇక్కడకు వచ్చిన సందర్భంలో స్థానిక ఉపాధ్యాయ సంఘంవారు, 26వ ఒక సభను ఏర్పాటుచేశారు. జొన్నల గడ్డలు పరాజాగారు అధ్యక్షత వహించారు సంఘ అధ్యక్షుడు కె పల్లయ్యగారు స్వాగత పత్రం సమర్పించారు. ముల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు సభలో తమ పూర్వ శిష్యుడైన వెంకట్రావుగారిని దీవించారు సన్మాన పత్రానికి వెంకట్రావుగారు ఉచిత రీతిని సమాధాన మిచ్చారు. కె సత్యానందరావుగారి వందనములతో సభ ముగిసింది.

చిత్తూరు

చిత్తూరు, అక్టోబరు 30 హిందీ సౌహార్ద్ర సంఘసభ్యులు చంద్రబాబు పాండే, రాఘవదాసు (ఎం ఎల్ ఎ), రామనారాయణ మిశ్రాగార్లు మొన్న నిచ్చటికి వచ్చారు డి త్రినివాసఅయ్యంగారు హిందీ ప్రెసిడెంటులు తిరుపతి వీరిని జిల్లాజడ్జి అజీజ్ గారిగ యాజమాన్యమున జరిగిన బహిరంగ సభలో ఆహ్వానించి సత్కరించిరి త్రినివాసఅయ్యంగారు వారిని సభ్యుల కొగక పరిచిరి అటుపై వారు మువ్వురు యావద్ భారతమునకు హిందీభాష అత్యావశ్యకమని నిరూపించుచు ఉపన్యసించిరి

గుంటూరు పురపాలక సంఘ వ్యవహారాలు

మినిట్సు పుస్తకంలో ఒక సభ్యుని గురించి అధ్యక్షుని రిమార్కులు తొలగించవలసిందిగా

పురపాలకసంఘ తీర్మానం

గుంటూరు, అక్టోబరు 28: "ఈ నెల 7-న జరిగిన సమావేశంలో కౌంచిన నెం 844 రు తీర్మానంలో రత్నసభాపతి రావుగారిని గూర్చి యిరికించి వ్రాసిన వ్రాత అసమ్మతము. అప్రస్తుతము అయినందున పదరు వ్రాతను మినిట్సు బుక్కునుండి ఎత్తివేయ చేయుటకు తీర్మానించడమైనది" అని 1920 సంలో నెం 5 రు జిల్లా మున్సిపాలిటీల పట్టము 25 పెద్దయాలు 8 రూలు క్రింద నడింపలి వెంకట లక్ష్మీనరసింహారావు, పాతూరి వెంకటప్పయ్య (ప్రభృతులు 12 మంది సభ్యులు నోటీసు యిచ్చిన తీర్మానమును చర్చించి ఎరిమ్కరించుటకు గాను ఈ పురపాలక సంఘ సమావేశము ఒకటి నిన్న జరిగింది ఈ విషయం ప్రజల్లో కొంత అలజడి కలిగించడం వల్లనూ, పురపాలకసంఘ ఉపాధ్యక్షుడు యం ఏ సలాంగారి అధ్యక్షతన కొత్త పార్టీయేర్పాటు అయి తిరువాత జరిగిన ప్రథమ సమావేశమిదే అయినందువల్లను నిర్ణీత కాలమునకు ముందే అనేకమంది ప్రజలు పురపాలకసంఘ ఆవరణలో గుమిగూడిరి

ప్రథమంలో అధ్యక్షుడు ఉప్పుటూరి వెంకటప్పన్నయ్యగారు యీ సమావేశము యే పరిస్థితిలో ఏర్పాటు అయిందీ వివరిస్తూ, ఆకస్మికకారం పర్చనీయాంశాలే విషయంలో సభ్యులకుగాని అధ్యక్షునికిగాని, ఏ దైన ప్రత్యేక అనక్తిన్నట్లయితే ఆసమావేశంలో ఆ సభ్యులుగాని ఆ అధ్యక్షుడుగాని పాల్గొనుటకు వీలులేదని, తమకు యిప్పుడు చర్చనీయాంశములో ప్రత్యేకానక్తి యేమియు లేదనియు, అయినప్పటికి, ఆ విషయం చర్చించుటకును దానిపై ఓటింగు చేయుటకును అవకాశము కల్పింప తమ కిష్టములేదనియు అందువల్ల సభ్యుల లెవ్వరికిని అక్షేపణ లేకపోతే తాను యీ సమావేశమునకు అధ్యక్షత వహింతుమనియు తెల్పిరి అంతట పాతూరి వెంకటప్పయ్యగారు, యీ సమావేశంలో చర్చనీయాంశము అధ్యక్షుడుకు సంబంధించినది కాన వారు యీ సమావేశమునకు అధ్యక్షత వహించుట అంత శ్రేయస్కరం కాదనియు, అందువల్ల వారికి కళంకమూ ఆపాదించుట కనకాశమున లేకుండా వారు సమావేశమునుండి గైరు హాజరయిన సమంజసమని సూచించిరి అంతట అధ్యక్షుడు సమావేశమునుండి వెళ్లిపోయిరి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం ఏ సలాంగారు అధ్యక్షస్థానమును కలంకరించి సభా కార్యక్రమమును నిర్వహించిరి

పాతూరి వెంకటప్పయ్యగారు, అనేకమంది ప్రజలు ఈ సమావేశ కార్యక్రమమును తిలకించుటకు వచ్చి, అవకాశము లేనందువల్ల ఆవరణలో గుమిగూడి వున్నారనియు, వారికి సమావేశ కార్యక్రమమును తిలకించుటకు అవకాశము కల్పించవలెనని కోరిరి మూడాసు వాగయ్యగారు దీనిని బలపరచిరి అంతట అధ్యక్షుని ఉత్తర్వుపై అనేకమంది పైకి వచ్చిరి

నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు గారు గత సమావేశంలో, రత్నసభాపతి రావుగారు బాకలిగించు పదములు వాడినారని అధ్యక్షుడు మినిట్సుబుక్కులో యిరికించినారనియు, ఆ పదములు యెవ్వరికి బాధ కలిగించునవి కావనియు ఆ వాడిన పదముల పైనను పేర్కొనక, దుర్భాష వాడినారని వ్రాయుట అసమ్మతమనియు, అసలు ఆ ప్రసక్తి మినిట్సుబుక్కులోనుండ నవసరం లేదనియు చెప్పిరి మినిట్సుబుక్కులో యీ పదములు రెండు యిరికింపబడినవో సభ్యులకు చూపి తరువాత తాము యీ విషయమై యింత పట్టించుకు సేవారికారనియు, అయితే అన్యత్రుని పై యీ సభ్యుడే కొన్ని ఛార్జీలు మోపడం, వాటి విషయం విచారణ జరగడం, ఈ నెల 10-వ డిప్యూటీ ఐ యల్ బి గారు యిచ్చుటకు వచ్చి యీ ఛార్జీలు విచారించి నపుడు, యీ మినిట్సుబుక్కులో యిట్లు వ్రాయుటకూడ వారికి చూపించుటకవసరమనియు, ఛార్జీలు దాఖలుచేసిన సభ్యునిపై అన్యత్రుడు యిట్లు మినిట్సుబుక్కులో వ్రాయుట ఉత్తరోత్తర సభ్యుని గౌరవప్రతిపత్తులకు భంగము ఆపాదించుటకు అవకాశము కల్గునేమోనని భయముచే ఆవ్రాతను తీసివేయవలసిన అవసరత కలిందన్నారు ఆర్ యల్ నారాయణగారు తీర్మానాన్ని బలపరిచారు తెల్లపుల జాలయ్యగారు మాట్లాడుతూ సభ్యుల గౌరవమునకు భంగము కలుగకుండ కాపాడవలసిన బాధ్యత అన్యత్రునిమీద సభ్యులందరిమీదయున్నదనియు, అందువల్ల అధ్యక్షునికి, సభ్యులకుకూడ భంగములేకుండా తాము ఒక తీర్మానమును తయారుచేయతమనియు, ఆతీర్మానమునకు వరసింహారావుపంతులుగారి తీర్మానమునకును ప్రధాన విషయంలో తేడా లేదనియు అందువల్ల తీర్మాం ప్రతిపాదించిన వరసింహారావుగారు తమ సవరణను అంగీకరించవలెనని కోరారు ముహమ్మద్ మస్తాన్ గారు, తాము 10 సం॥ గా పురపాలక సంఘ సభ్యులుగా నున్నామనియు, యిటి అవ్యాయమైన సంఘటన యెప్పుడు జరిగి యుండ లేదనియు, నిజంగా జరుగ లేదన అవశ్యకత యేమియు లేదనియు అయినను జరిగినది కాన ఆవిషయమై విచారించక, దానిని పరిష్కరించు తూర్పుగా ఆలోచింపవలయునని రి

సలాంగారు యిప్పటి పరిస్థితులో యీ సవరణ తీర్మానమును యేకగ్రీవంగా ఆమోదించుటయే యోగ్యము గౌరవమని, నరసింహారావుగారికి యీసవరణ తీర్మానమును అంగీకరించమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, వరసింహారావుగారు అధ్యక్షుని ఆజ్ఞప్రకారం సవరణ తీర్మానమును తాము అంగీకరించుచున్నామని వెల్లడిచేశారు. అంతటి సవరణతో తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. సం వి.

తిరువాలంగాడుకు భక్తివత్సలంగారి రాక

పట్రపెరుంబూదూరు ఆరకోణం రోడ్ల ప్రారంభోత్సవం

తిరుత్తని అక్టోబరు 30 పబ్లిక్ వర్క్స్ మంత్రి యం భక్తవత్సలంగారు నిన్న తమ తాలూకా తిరువాలంగాడు వచ్చిరి గ్రామవాసులు మేరలో చిత్తూరు జిల్లా అధ్యక్షుడు యస్ పి. చెంగల్రాయనాయుడు, జిల్లాకలెక్టరు వి రామచంద్రన్, తిరువాలంగాడు యం యల్ యే సభ్యులు డి. మునిరత్నంనాయుడు వి గోపాలరెడ్డి, హైస్కూల్ ఇంజనీయరు, మహమ్మద్ షరాలి మున్నగువారు వారికి స్వాగత మిచ్చిరి మంత్రిగారు స్థానిక పటరాజ దేవాలయంలో స్వామి దర్శనంచేసుకొని తర్వాత అక్కడ జరిగిన సభలో పొల్దానిరి చెంగల్పట్టు జిల్లా అధ్యక్షుడు వి. కె రామస్వామి మొదలి, వార్తాకాడు యల్ అధ్యక్షుడు యస్ రామచంద్రారెడ్డి, మంపరేండెంటింగు ఇంజనీయరు కె కె పంబియారు యం దొరకన్ను (ఎం ఎల్ ఎ) గారలు కూడ వచ్చిరి చెంగల్రాయనాయుడు గారు సభ నుపక్రమించుచు, తిరువాలంగాడు నుండి చెంగల్పటు జిల్లాలోని పట్రపెరుంబూదూరుకు, వార్తాకాడులోని ఆరకోణమునకు నిర్మించిన రెండు రోడ్ల చరిత్రమును వివరించిరి మంత్రిగారు యింకను చిత్తూరుజిల్లా అభివృద్ధి విషయమున దయాదృష్టి సంచిత్తుపుము, మదనపల్లి, కాళహస్తి, పుత్తూరు మున్నగు ప్రదేశములకు కూడ విద్యుద్దీపాలు సరఫరా చేయించాలని, చెరువులు, పరవు కాలువలు, ఊటకాలువలు మున్నగు వానిని పునరుద్ధరించి రైతాంగమునకు తోడుపడవలెనని అర్థించిరి తిరుమలిశెట్టి గారు అరకోణమలో పనిచేసిన పత్రమును మంత్రిగారికి సమర్పించిరి మంత్రిగారు తనకు క్షీరంతవ లేకుండ చిత్తూరుమండల ప్రజాభ్యుదయమునకు బలయం ప్రణాళికలకు సాయపడుటకు కృషిచేయుదునని. సభానంతరం తిరువాలంగాడు పట్రపెరుంబూదూరు, తిరువాలంగాడు- అరకోణమురోడులకు ప్రారంభోత్సవము జరిపిరి పిమ్మట పేరరాఘవపురము వెళ్లిరి, పేరరాఘవపురము కాపేరి నుండి పగైరా గ్రామప్రజలు మంత్రిగారికి స్వాగతములిచ్చి తెలుగు భా

క్రీడారంగం

రోవర్స్ కప్ ఫుట్‌బాల్

ఫైనల్సులో హైద్రాబాద్ జట్టు గెలుపు

బొంబాయి, అక్టోబరు 31 రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో నేడు హైద్రాబాద్ పోలీసు జట్టువారు, కలకత్తా ఆర్యన్స్ జట్టును ఒక గోలు నేటి ఓడించారు నేటి ఆట చూచుటకు అనేకమంది ప్రేక్షకులు వచ్చారు. నేడు పెలవురోజు కాబట్టియిన్నప్పటికీ యింతమంది యిదివరకెన్నడూ రాలేగ హైద్రాబాద్ జట్టులో మస్సేనూర్, ఎర్రయ్య బాగుగా ఆడినారు.

హైద్రాబాద్ జట్టులో నేడు యీ కింది వారు ఆడినారు.

ఎర్రయ్య అజీజ్, ప్రువాల్, జాట్రిక్, జుమాల్, నూర్, మూకీ లాయిక్, దొరై స్వామి, మసూస్సే, మహమ్మద్

పోటీ అనంతరం బొంబాయి ఛీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు అబ్కార్ బాబా భార్య రతిపాత్రలు పంచిపెట్టారు ఇది రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు రజతోత్సవం

ఈ టూర్నమెంటులో కిందటి 10 సంవత్సరాలలోను గెలిచినవారి పేర్లు ఇవి

1940 మహమ్మడెన్ స్పోర్టింగ్.
1941 బెల్లు రేజి మెంటు.
1942 బాటా స్పోర్ట్స్ క్లబ్బు
1943 రాయల్ ఎయిర్ ఫోర్సు
1944 బ్రిటిషు నేవీ ఎయిర్ ఫోర్సు మెంటు కాంపు
1945 మిలిటరీ పోలీసు కాంప్సు
1946 బ్రిటిషు నేవీ ఎయిర్ ఫోర్సు మెంటు కాంపు.
1947 రద్దుచేయబడింది
1948 బెంగుళూరు మునిసిపాలిటీ
1949 తూర్పు బెంగాల్,
1950 హైద్రాబాద్ పోలీసు.

అస్సాం సహాయార్థం బొంబాయిలో ఫుట్‌బాల్

ఒకపోటీలో ఫిలిం నటినటులు పాల్గొంటారు

బొంబాయి, అక్టోబరు 31: అస్సాంసహాయార్థం తేపుఖిక్కడ రెండు ఫుట్‌బాల్ పోటీలు నడుపబడుతున్నవి. ఒకఆటలో భారత దేశ ప్రఖ్యాత ఫిలిం నటీనటులు పాల్గొంటున్నారు. ఈ జట్టులో యీ కింది వారున్నారు. నవాజ్ షేక్ ముక్తార్, కైరాజ్ దుర్రానీ, సుశీల్ దిలీప్‌కుమార్, మోతీలాల్ ఆస్తార్ హుస్సేన్, ఆగా, హరిశ్చంద్రు ఈ జట్టుతో బొంబాయి అమెచ్యూర్సుజట్టు ఆడుతుంది. ఈ ఆటకుమ్యూనిస్టు దేవిడ్, కైస్సు అశోక్‌కుమార్ యాహూబ్‌లుంటారు సాయంత్రం ఆటనుప్రారంభిస్తారు. రెండు ఆటలలో బొంబాయిజట్టు, రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గెలిచిన హైద్రాబాద్ పోలీసుజట్టు ఆడుతాయి

ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్

మద్రాసు, నవంబరు 1: త్రివేంద్రంలో జరుగనున్న దక్షిణప్రాంత ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టూర్నమెంటులో మద్రాసు యూనివర్సిటీ తరపున యీ కింది వారు పాల్గొంటున్నారు

టి బి జోసెఫ్ (క్రిస్టియన్) సి బలరాము మోజెస్ (క్రిస్టియన్) ఎస్ సి ఓమెన్ (క్రిస్టియన్) ఎం ఎస్ కందస్వామి (లా) మునికవచకళ (లా) కె సి మహమ్మద్ (మద్రాసు మెడికల్) ఎ కేసు జాన్ (సాన్లీ మెడికల్) ఎస్ పీటర్, కె బాలాజీ, టి ఆర్ అరుణాచలం

ఈ జట్టు నవంబరు 6 న త్రివేంద్రం వెళ్లుతున్నది. నవంబరు 8 న ఆంధ్ర ఉస్మానియా యూనివర్సిటీలకు జరిగే ఆటలో గెలుపొందే జట్టుతో మద్రాసు జట్టు ఆడుతుంది ఇంటర్ యూనివర్సిటీ టూర్నమెంటులో వాలీబాల్ మూడవ చేర్పాటుగా దీ మొదటిసారి

ఇంటర్ అసోసియేషన్ టెన్నిస్

మద్రాసు, నవంబరు 1: హైద్రాబాద్‌లో జరుగనున్న ఇంటర్ అసోసియేషన్ టెన్నిస్ పోటీలలో మద్రాసు తరపున పాల్గొనే జట్టుకు ఎస్ కృష్ణస్వామి నాయకుడుగా ఉంటున్నాడు ఈ పోటీలు హైద్రాబాద్‌లో నేడు ప్రారంభమవుతవి. మైసూరు జట్టుకు, తిరువాన్కూర్ కొచ్చిన్ జట్టుకు నేటినుండి పోటీ ప్రారంభమవుతుంది. 6 న లేదీనుండి మద్రాసు, హైద్రాబాద్ జట్టులకు ఆట జరుగుతుంది మద్రాసు జట్టులో ఎస్ కృష్ణస్వామి ఎం వి జి అప్పారావు, ఎస్ విశ్వమోహన్ ఉన్నారు హైద్రాబాద్ జట్టులో సజ్జాద్ హుస్సేన్, ఫర్కుంజాలీ ఖాన్, గౌస్ మహమ్మద్, ఎం వి. కాజీ లున్నారు అప్పారావు, విశ్వమోహన్‌లు విజయవాడలో రేపు హైద్రాబాద్ వెడుతున్నారు 8 న లేదీన కృష్ణస్వామి వెడుతున్నాడు

బొంబాయి గవర్నరుజట్టు

బొంబాయి అక్టోబర్ 31 యీ నెల 25 26 27 లేదీలలో కాశుస్వెల్లు జట్టుకు బొంబాయిగవర్నరు జట్టుకు యిక్కడ జరుగనున్న క్రికెటు ఆటలో గవర్నరుజట్టుకు యీ కింది వారు నిర్ణయింపబడినారు.

ఉత్తర బోర్నియోకు త్వరలోనే స్వపరిపాలన

తొలిచర్యగా శాసనసభ యేర్పాటు

లండన్ అక్టోబరు 31: బ్రిటిష్ సంరక్షిత రాజ్యంగా ఉన్న ఉత్తర బోర్నియోలో, ఒక శాసనసభ, ఒక కార్యనిర్వాహక సభ యేర్పాటు చేయబడునని నేడు అధికారపరిత్యాగ ప్రకటింపబడినది ఇంతవరకు గవర్నర్ సర్ రాల్ఫ్‌హోల్ ఒక సలహాసంఘ సహాయంతో యీ సంరక్షిత రాజ్యాన్ని పరిపాలిస్తున్నారు స్వపరిపాలనాధికార ప్రతిపత్తిని కల్పించేందుకు, తొలిచర్యగా శాసన సభ, కార్యనిర్వాహక సభ యేర్పాటు కాబోతున్నవి శాసనసభలో, ముగ్గురు ఎక్స్‌అఫీషియో సభ్యులు 9 మంది అధికారులు, 10 మంది నామినేట్ చేయబడిన సభ్యులు ఉంటారు శాసన సభ సమావేశములకు గవర్నరే అధ్యక్షత వహిస్తాడు కార్యనిర్వాహక సభలో, ముగ్గురు ఎక్స్‌అఫీషియో, సభ్యులు, యిద్దరు ఉద్యోగులు 4 మంది నామినేట్ అయిన సభ్యులు ఉంటారు

ఈ రెండు శాసనసభల యేర్పాటు వలన రాజ్య రాజకీయాభివృద్ధిలో ప్రధానమైన ఘట్టమని చెబుతూ బ్రిటిష్ వలస రాజ్యశాఖా కార్యదర్శి కేమ్స్‌గ్రిఫిన్ ఉత్తర బోర్నియో గవర్నర్‌కు సందేశం పంపాడు.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు కౌన్సిలుకు ఎన్నికలు

వాల్తేరు, అక్టోబరు 28 ఆంధ్రకళాపరిషత్తూ సెనేటుసభ్యులు, కౌన్సిలుకు డాక్టరు తోలేటి కనకరాజు యం వరసింహారావు, పెద్దాడ సీతాపతిరావు గార్లను ఎన్నుకొన్నట్లు, రిజిస్ట్రారు ప్రకటించారు

రాజా మహారాజ్ సింగ్ (కాన్పూర్) పాటియాలా మహారాజా, తుస్సీ మోడి హెచ్ ఆర్ అధికారి, ఎం ఎస్ రణబీర్ సింహాజీ, సులూం అహమ్మద్, సి ఆర్ రంగాచారి, రాయ్‌సింగ్, ఎం ఆర్ దేశ రాజేంద్రసింగ్, ఎ కే ఖన్నా, 12 వ వాడు గుల్ మహమ్మద్

పాటియాలా రాజాజట్టు

పాటియాలా, అక్టోబర్ 31 కామన్వెల్తు జట్టుకు, పాటియాలా మహారాజా జట్టుకు యీ నెల 11, 12 13 లలో యిక్కడ జరుగనున్న క్రికెటు ఆటలో పాటియాలా జట్టు బలమైనదిగా ఉంటుందని తెలుస్తున్నది పాటియాలా జట్టులో ఆడుటకు ముస్తాక్ అలీ రంగాలారి కిమ్‌కాబండ్, సి ఎస్ నాయుడు పృథ్వీరాజ్, జాబూసేలీ అంగీకరించినట్లు వారిదగ్గర నుండి మహారాజాకు సమాధానాలు వచ్చాయని తెలుస్తున్నది మహారాజాజట్టులో ఉండే యితర ఆటగాళ్ళ పేర్లు పాటియాలా మహారాజా, జాయ్‌సింగ్ దళేందర్ సింగ్, వలగలా రాజాసాహెబ్, ఇంద్రజిత్

లక్నో క్రికెటు ఆటస్థలంలో కొట్లాట

లక్నో, అక్టోబరు 1 కామన్వెల్తు జట్టుకు, యు. పి గవర్నరుజట్టుకు క్రికెటు ఆటే జరిగిన స్థలంవద్ద విన్న కొట్లాట జరిగిన దానిపైజాబాదు 800మంది విద్యార్థులు నేడు కౌన్సిలు భవనంవద్ద అనుమతి ప్రదర్శన జరిపారు కౌన్సిలు భవనం వద్దకు వచ్చుటకు ముందు యూనివర్సిటీ విద్యార్థులు ఒక భారిపి పోలీసు ఆఫీసర్లు దర్యాప్తు తీవ్రంగా ఖండించారు. గాయపడిన విద్యార్థులకు పరిహారమివ్వాలనీ, సంఘటనపై విచారణజరిపి పోలీసు ఆఫీసర్లను శిక్షించాలనీఅన్న కోర్కెలను పురస్కరించుకొనే అనంతరం విద్యార్థులు పెద్ద ఊరేగింపుగా కౌన్సిలు భవనం వద్దకు వెళ్లారు. విద్యార్థులపెంట 6 గురు యూనివర్సిటీ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు కూడ వచ్చారు. సంఘటనపై విచారణ జరిపి తీరవలసిన పోలీసు ఆఫీసర్లను శిక్షించేదనీ, తమలో విశ్వాసముంచవలసిందనీ యు పి. ముఖ్యమంత్రి గోవింద వల్లభపంత్ విద్యార్థులకు చెప్పారు. నిన్నటి సంఘటనలలో గాయపడిన విద్యార్థులకు పరామర్శించేటేసి విషయంలో తాను స్వయంగా ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటానని వారు విద్యార్థులకు తెలపటినుండి కాలాశాలలకు హాజరగుటకు నిర్ణయించుకొన్నారు విన్నటి సంఘటనను గురించి నిష్పాక్షిక విచారణ జరిపించుట అవసరమని యూనివర్సిటీ ప్రొఫెసర్ డా॥ రామాధార్ మిశ్రా (కాంగ్రెస్ ఎం ఎల్ ఏ) చెప్పారు

నెల్లూరులో క్రికెటు ఆట

నెల్లూరు, నవంబరు 1: నెల్లూరు క్రికెటు క్లబ్బు యూజరూశ్యాక్ష మెన్న ఆదివారం శాదు జిల్లా పోలీసు సూపర్నెంటు జట్టుకు, క్లబ్బు సెక్రటరీ జట్టుకు క్రికెటు ఆట జరిగింది ఇందులో పోలీసు సూపర్నెంటు జట్టు 14 పరుగుల ఆధిక్యతతో గెలుపొందింది స్కోరు వివరాలు ...

పోలీసు సూపర్నెంటు జట్టు 79 (శ్రీపతిరావు 27 లో కాభిరాజు 20 మునుస్వామి 18 పరుగులకు 5 వికెట్లు, ఆర్ కె రెడ్డి ఒక్క పరుగుమీద యిచ్చుకుండా 2 వికెటు, ఎం. పాపారావుయిరూ 16 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నారు)

సెక్రటరీ జట్టు 65 (మునుస్వామి 20 రాజన్ 29 పరుగులకు 6 వికెటు జయరామన్ 7 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు

పోలీసు సూపర్నెంటు జట్టుకు ఎం జయరామన్, సెక్రటరీ జట్టుకు వాపాయిరూన్ నాయకులుగా ఉన్నారు

అర్థిక సాంఘిక వ్యాపార విషయాలు

అంతర్జాతీయ తగరపు ఒప్పందం అమెరికా, బ్రిటన్ల విభేదం

బొంబాయి వ్యాపారస్తుని వివరణ

బొంబాయి, అక్టోబరు 31: ఇప్పుడుతగరపు వ్యాపారవిషయమై అంతర్జాతీయ ఒప్పందం చేసుకోరాదని అమెరికా చేస్తున్న వాదం సబబుగానే వున్నట్లు కనిపిస్తున్నదని బొంబాయి తగరపు వినిమయదార్లలో ప్రముఖుడయిన అసెన్‌వాలా పేడికక్కడ పి టి ఐ విలేఖరితో మాట్లాడుతూ అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు

"స్వేచ్ఛా వ్యాపారంవల్లనే ధరలుతగ్గగలవని అమెరికన్లు భావిస్తున్నారు అది సరిగానే కనిపిస్తున్నది జెనీవాలో ఒప్పందాన్ని జరపటానికి జరుగుతున్న ప్రయత్నాలను గురించి వస్తున్న వార్తలను చూస్తే ఒప్పందం సాధ్యమయేట్లు కనిపించటంలేదు ప్రస్తుతం తగరపు ధరలు అత్యధికంగా పెరిగిపోవటమే దీనికి కారణం. అవాంతరపరిస్థితి నష్టే అక్కరకు రాగలదన్న ఉద్దేశంతో 2 లక్షల టన్నుల తగరాన్ని విలవ చేయాలని అమెరికా ప్రయత్నిస్తున్నది ఇప్పుడు లక్ష టన్నులు ఉన్నవి.

ఉత్పత్తిదారులు అమెరికా చెల్లించే ఎక్కువ ధరలను జేబులో వేసుకోటానికి చాలా ఉత్సాహపడుతున్నారు అయితే అమెరికా తన అవసరాలకు నిలవచేసి, తరవాతి ఒక్కసారి నిలవలను విడుదలచేసిందంటే మార్కెట్ ధరలు గుళ్లలుమని కూలిపోతాయి. తగరపుగనుల యజమానులయిన బ్రిటిష్‌వారు, డచ్చివారు దీనికి ఇష్టపడటంలేదు తగరానికి గరిష్ఠ, కనిష్ఠధరలను రెండింటినీ నిర్ణయిస్తూ ఒప్పందం జరగాలని వారు ఆశాపడుతున్నారు

అయితే అవసరంకొద్దీ ఇప్పుడు ఎక్కువ ధరని పెడుతున్నప్పటికీ కొనుగోలుదారు అయిన అమెరికా ఈ విధంగా ధరలు నిర్ణయించకపోవటానికి ఇష్టపడటంలేదు. బ్రిటిష్, డచ్చిగనుల యజమానులు టన్ను తగరపు గరిష్ఠధర 850 పౌన్లు, కనిష్ఠధర 600 పౌన్లు ఉండాలని కోరుతున్నారు. లండన్‌లోని మెటల్ ఎక్స్ఛేంజ్ వ్యాపారస్తులు టన్నుధర నెయ్యి పౌన్లవరకూ పోవచ్చునని భావిస్తున్నారు.

1950 లో ఉత్పత్తి 171 వేల టన్నులనీ, వాడకం 139 వేల టన్నులు ఉంటుందనీ, అమెరికా 40 వేల టన్నులను నిలవచేస్తుందనీ అంచనా వేయబడ్డది ఇండియాలో ఈ లోటాన్ని ఆపే నిలవ చేసేసినట్లుకనిపించదు కనుక త్వరలోనే దానికి కటకట ప్రారంభం కావచ్చును" అని అసెన్ వివరించాడు

దిగుమతి విచారణసంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబరు 30 భారతప్రభుత్వ దిగుమతి సలహాసంఘం ఈ వేళ ఇక్కడ వాణిజ్యశాఖామంత్రి శ్రీ ప్రకాశ్ గారి అధ్యక్షతన సమావేశమై దిగుమతి కంట్రోలు విచారణ సంఘంవారు చేసిన తీర్మానాలు సూచనలను ఆమోదించింది

1 దిగుమతి లైసెన్సులు ఇవ్వటంలో అవలంబించవలసిన పారదర్శకక్రమం. విచారణ సంఘంవారు పూర్వం నిర్ణయించిన క్రమంలో కొన్ని మార్పులు సూచించారు

2 లైసెన్సులు ఇవ్వటంలో అవలంబించవలసిన పద్ధతి లైసెన్సులు ఇచ్చే కార్యక్రమం యావత్తు ఆద్యంతం ఒక్క చేతిమీదుగా జరగాలని చూడబడెడ్డు, తపనిని వీలైనంతవరకు కేంద్రీకరించాలి

3 పచ్చి రెండేళ్ళపాటు గరిష్ఠ వ్యాపారార్థం సంపాదనచేసే విదేశ ద్రవ్యానికి ఒక గరిష్ఠ పరిమితిని ముందుగానే నిర్ణయించి లైసెన్సులు దానిప్రకారం మంజూరు చెయ్యాలి

4 రేవు సలహాసంఘాలను, వాణిజ్యసలహా సంఘాలను నియమించాలి

5. దిగుమతి వ్యాపారాలలోకి కొత్త వారినికూడా ప్రవేశింపనిచ్చి అవసరమైన పోటీతత్వాలన్నీ కల్పించాలి

1951 వ సంవత్సరంలో జనవరి నుంచి జూనువరకు ప్రభుత్వం అవలంబించే విధానం ఎట్లా ఉండాలి అన్న విషయంకూడా చర్చించి ప్రభుత్వానికి సభ్యులు కొన్ని సూచనలు చేశారు

పత్తి కంట్రోలు ముఖ్యమైన సిఫార్సులు

బొంబాయి అక్టోబరు 30 1950–51 సంవత్సరపు పత్తి కంట్రోలుకు సంబంధించిన ముఖ్యమైన సిఫార్సులు భారత ప్రభుత్వం వారి చేనియమింపబడి ఇవాళ కేటాన్‌మెంటులో కమిషనరు ఆఫీసులో జరిగిన కేంద్ర పత్తి సలహా సంఘ ప్రథమ సమావేశం నిర్ధారింపబడినవి

1950–51 సంవత్సరానికి ఈ సంఘానికి అధ్యక్షత ఉపాధ్యక్షులుగా వరుసను సెబీ వాడియా, పారయ్యగార్లు ఎన్నుకొనబడినారు

ఇప్పటిమట్టుకు మధ్యభారత మధ్యప్రదేశ్ హైదరాబాగు సౌరాష్ట్ర మద్రాసురాష్ట్రాల్లో ప్రాంతీయ సంఘాలను నియమించవలసిందిగా సిఫార్సు చేయుటకు నిశ్చయింపబడింది.

నియమనానంతరం ఈ సంఘాలు ఆయా ప్రాంతాలలో ముఖ్యమైన ఒక పత్తి మార్కెటింగు కేంద్రంలో పెలకొని పనిచేస్తాయి

చెరకు ధర మణుగుకు రూ 1-14-0 ఉండాలి

ఉత్పత్తిదార్ల యూనియన్ తీర్మానం

పాట్నా, అక్టోబరు 31 కిలో చెరకు ఉత్పత్తిదార్ల యూనియనునిన్న విక్రయించే సరుకు వేళ మైమణుగుకు రూ 1-14 0 చొప్పున అయినా చెరకు ధరను నిర్ణయించవలెనని చేశారు. చెరుకు ధరలు బట్వాడా చేసిన వారంలోపల చెల్లించవలెనని ఫ్యాక్టరీలకు నిర్ణయించుకొన్న [illegible] త్తు చెరకుసరఫరాను చెరుకు ఉత్పత్తిదార్ల సంఘాలకు అప్పగించవలెనీ [illegible] సమావేశంలో కోరారు

ఆహార పదార్థాల ధర [illegible] యంలో ఏమాత్రమూ పాలుపంచుకోలేదు, జనాభాలో ఏదోఒక వర్గాన్ని [illegible] పరచడానికని టన్నుకు పగ 18 1 [illegible] 18 అణాల ధరకు దొరికేటటు చేయుటకు [illegible] రుకు ధర ఇలాతగిలించటం ఏమాత్రమూ న్యాయంగా లేదనికూడా అందులో పేర్కొనబడింది

పాకుదార్ల చెల్లింపుత్తి, విక్రయాల విషయంలో, అవసరమని భావించబడిన ప్రభుత్వవారి జోక్యపట్ల తమ సమావేశంవారు తీవ్రనిరసన తెలిపారు.

చెరకు ఉత్పత్తిదార్ల సౌకర్యానికై ఉత్పత్తిదార్ల సంఘాలకే ఎక్కువ ప్రత్యేక కోటాలు ఇవ్వాలని పలువురిగా కూడా సమావేశంవారు కోరారు.

బొంబాయి రాష్ట్రంలో బెల్లం నిల్వల జప్తు

బొంబాయి అక్టోబర్ 31: రాష్ట్రంలో దాదాపు 50 మంది టోకు వ్యాపారస్థులవద్ద ఉన్న నిలవ నిల్వల యావత్తు జప్తు చేయుటకు బొంబాయి ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వు చేసింది భారత ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బెల్లం విక్రయించుటకు ఈ వ్యాపారస్థులు నిరాకరించడం వల్లనే యీ ఉత్తర్వు చేయబడింది.

వాణిజ్య మహామండలి సభ

కలకత్తా అక్టోబరు 30 అసోసియేటెడ్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ వార్షిక సర్వ సభ్య సమావేశము డిసెంబరు [illegible] న కలకత్తాలో జరుగును భారతదేశ ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు సభలో ఉపన్యసించెదరు

దేశంలో పత్తి సాగు

న్యూఢిల్లీ అక్టోబరు 30: 1950–51 సం॥ లో మొత్తం 71,17 000 ఎకరాల్లో పత్తిపంట వేయబడినదనీ, ఇది కిందటి సం॥ కన్నా 671 వేల ఎకరాలు ఎక్కువనీ తెలుస్తున్నది.

పరిశ్రమల కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 30: వృద్ధాప్యంలో పనినుండి విరమించుకునే కార్మికునికి, అకాల మరణం వాతబడే కార్మికునిపై ఆధారపడిన వారికి ఏదోఒక ఆధారం కలిగించడంపై పరిశీలనలో ఇక్కడ సమావేశమయ్యే కార్మిక స్థాయిసంఘం చర్చలు జరుపుగుంది. ప్రావిడెంటు ఫండు ప్రణాళిక చట్టరీత్యా అమలు పరచాలనే విషయంపై స్థాయిసంఘ సభ్యులకు అంగీకారం కుదిరినదట ఇందుకై ఒక సమగ్రమైన బిల్లు తయారుచేసే విషయాన్ని కేంద్ర కార్మికశాఖ పరిశీలిస్తున్నది ప్రతి కార్మికుడు తన వేతనంలో నూటికి 6½ వంతులు ప్రావిడెంట్ ఫండుకు చెల్లించాలనే ప్రాతిపదికపై ఈ బిలు తయారౌతుందట. యజమానికూడా అంతే మొత్తాన్ని చెల్లిస్తాడు. ముప్పైరూపాయలకాని, అంతకుమించి కాని వేతనాలు కలిగిన కార్మికులు నిర్బంధంగా ఫండులో చేరాలనీ, ఇతరులు కోరుకున్నట్లయితే చేరడానికి అవకాశం ఉండాలనీ సూచన జరిగింది.

జాతీయట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఎన్నికలు

జంషెడ్‌పూరు, అక్టోబరు 31 భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ ఖండూభాయ్ దేశాయి గారును, కార్యదర్శిగా శ్రీ హరిహరనాథశాస్త్రి గారును తిరిగి ఎన్నుకొనబడిరి శ్రీ శాంతిలాల్ షా గారు కోశాధ్యక్షులుగా ఎన్నికయైరి 22 తో కూడిన కార్యవర్గ మేర్పడినది శ్రీ ఖండూభాయ్ దేశాయి గారు ఉపన్యసించుచు గత మూడు సంవత్సరములలో సంస్థవర్కర్లు చేసిన పనిని ప్రశంసించిరి తమపై మోపబడిన బాధ్యతను అందరు పాలు పంచుకొందురని ఆశించిరి

శ్రీ దేశాయి గారు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లిరి అన్నట వారు కార్మిక సంబంధముల బిలును విచారించుట కేర్పరుపబడిన సెలెక్టుకమిటీ సభలో పాల్గొందురు

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 1:

బంగారు – బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1–8 ఎడ్వర్డుబొమ్మ నిల్వ బాట్సుతోసహా రు. 74 14 0 పెట్టాబంగారు తులం 107 10 0 మూసబంగారు 106 6–0 పీసుబెండి తులం 100 8 (రెడి) 180–8–0 నండి తులం 1–8 1–18 6

వేసుసెనగ (581 పౌ 1–8 ఎక్సు కోస్తాగిడ్డెంసులు (మెడీసీన్ – నిల్సులాట్సుతో సహా) టోలుకోలం రు 189 190

దక్షిణాఫ్రికా పట్టణాలలో భారతీయ ప్రాంతాలు

ప్రధాని మలాన్‌కు నెటాల్ భారత యూనియన్ విజ్ఞప్తి

డర్బన్ అక్టోబరు 30 దక్షిణాఫ్రికా యూనియనులోని పట్టణములోని భారతీయుల దామాషాకు అనుగుణంగా నంతమేరకు భారతీయులకు ప్రత్యేకించి వలెనని సూచించు విజ్ఞప్తి నొకదానిని జాతీయ వాదులతో కూడిన నేటాల్ భారత యూనియనువారు నేడు డా॥ ఆఫ్రికా ప్రధాని డా॥ మలన్ గారికిని, న్యాయశాఖ మంత్రి స్వార్టు గారికిని సమర్పించిరి

నేటాలు ప్రభుత్వమువారును భారత ప్రభుత్వమువారును గానిచేయగలిగియుండిన ఒప్పందపత్రిక సమర్పించి 'ఇండియా చట్టలేబర్' పద్ధతిపై దక్షిణ ఆఫ్రికాకు తీసికొని రాబడిన భారతీయుల సంతతివారు తమ కష్టనష్టాలను సమర్పించిరి దక్షిణ ఆఫ్రికా యందలి వివిధ జాతులవారికి వివిధ ప్రాంతములను ప్రత్యేకించు చట్టము భారతీయులను భయభ్రాంతులనుగా చేసినవి మెమొరాండమ్ తెలుపుచున్నది. "భారతి ఇండియన్ యూనియన్ మొదటిజట్టు డర్బనందలి నేటాలు లోపులో 1860 సం॥ లోనే దిగెను అప్పుడు తమ భారతీయులకు సుస్వాగత మొసంగిరి ఆఫ్రికా సంపదకు కారణభూతు లయినందునే వారిని పొగడిరి ఇప్పుడు దక్షిణ ఆఫ్రికాలోనున్న భారతీయుల మొత్తం జనాభాలో ఇండియన్ యూనియన్ సంతతికి చెందినవారు 100కి 70 వంతులు వారు అతి నీచులు భారతదేశములో వారికి యిండ్లులేవు దక్షిణ ఆఫ్రికాను వారు స్వగతముగా జేసుకొనియున్నారు నిర్ధయముగా జీవించగలుటకు గాను భారతప్రజలకు రక్షణ యొసంగవలసి యున్నది" అని మెమొరాండమ్ చెప్పుచున్నది

కలకత్తాలో మద్రాస్ మంత్రి రోష్ విక్టోరియా చర్చలు

కలకత్తా, అక్టోబరు 30 పశ్చిమ బెంగాలు మత్స్యశాఖ యెట్లు పనిచేయుచున్నదో పరిశీలించుటకు యిర్పటికి వచ్చిన మద్రాసు ఆహార, మత్స్యశాఖ మంత్రి శ్రీ రోష్ విక్టోరియా గారు నేడు పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి సి రాయి గారిని కలిసి కొంత మాట్లాడిరి ఆర్థికశాఖ మంత్రి పర్కారు, ఆహారశాఖ మంత్రి శ్రీ సేన్ పరిషత్ సంఘశాఖ మంత్రి డా॥ అహమ్మద్ గారలను గూడ రోష్ విక్టోరియా గారు కలిసి కొంతసేటి ఉదయము విక్టోరియా గారు నగర తూర్పు పరిసరమున నున్న జాలరుల పరిషత్ సంఘమును వీక్షించిరి

ముస్లిమ్‌లీగునుండి మాండోట్ నవాబు విష్కరణ

లాహోరు, అక్టోబరు 29 పాకిస్తాన్ మాజీ ప్రధాని మాండోట్ నవాబు ఖాన్ ఇఫ్తికర్ హుస్సేన్ ఖాన్ గారు ముస్లిమ్‌లీగునుండి వదలిపెట్టి నిశ్చయించెనని నమ్మకముగా తెలియుచున్నది.

మైసూరులోని యువజన సేవాసంస్థలు

బెంగుళూరు, అక్టోబరు 31 మైసూరు రాష్ట్రంలోని సేవాదళ్, బాయ్‌స్కౌట్సు, గరళ్ గైడ్సువంటి వివిధ యువజన సంస్థలను ఒకటిగా చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె సి రెడ్డి గత శాసనసభ డోజ్ బళ్ళారులో చెప్పాడు

హిందీ పరీక్షా ఫలితములు

మదరాసు అక్టోబరు 31 గత సెప్టెంబరు నెలలో జరిగిన ప్రవీణ విశారద పరీక్షా ఫలితములు నవంబరు 4 తేదీ సాయంత్రం ప్రకటించెదరని దక్షిణ భారత హిందూస్తానీ ప్రచార సభ పరీక్షల కార్యదర్శి ప్రకటించుచున్నారు

పరీక్షకు హాజరయినవారు ఎక్సు ఫెల్లర్ (ఏ సెక్షన్)		
విలో శాతం యాభై యాభై ఎ	రు	384 386
నవంబరు	రు	879–0–0
డిసెంబరు	రు	369–0 0
డిసెంబరు జనవరి	రు	366, 367
జనవరి	రు.	363 364
పెంకాయసూరె (87½ పౌన్లుగల డబ్బా)		
ఒకటికి కిలాన్	రు	41 0 9
"కలకత్తా"	రు	40 8–9
ఆముదం		
500 పౌన్లుగల బాయిలు ఒకటికి		
"నరసరావుపేట"	రు.	850 855
"తిరుపత్తూరు"	రు.	835, 840
పంచదార		
"నెల్లికుప్పము"	(2 అందరు)	89 7 1
"అయాం"	(2 అందరు)	రు 98–2–6
"శారదాపురి"	(2 అందరు)	98 2 6
"మజోరియా"	(2 అందరు)	92 0–11
"ఉయ్యూరు"	,,	90–12 8

న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 31

డిసెంబరు	40 25/40.27	మార్చి 40 20/
40 20 మే 39 90/39 96 జూలై	39 55/39 55	
అక్టో 36 06/36 06 డిసెంబర్	35.85/35 85	
మార్చి unrecelved		
మిడ్లింగ్ హోజరు		41 08
మార్చి (గరిష్ఠధర)		40 49
(కనిష్ఠధర)		40 06

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	పైన	40 9
నిన్న		40 65
,, ముగింపు	పైన	40.20
నిన్న		40 18

ఎస్టేట్లలో పాతబాకీల వసూలు

వడ్డీవసూలును నిలుపుదల చేయుటకు హామీ

మద్రాసు, అక్టోబరు 30 ఇటీవల గవర్నమెంటువారు వ్యాధీనం చేసుకొన్న తిరుమల తిరుపతి దేవస్థానపు ఎస్టేటు, తదితర యెస్టేట్లలోను బకాయి బాకీలను వడ్డీతోసహా వసూలు చేయుటకు ఆయా యెస్టేట్లు మేనేజరు ప్రయత్నము చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమై రెవిన్యూబోర్డు మెంబరున్ను యెస్టేట్ కమిషనరున్ను అయిన శ్రీ కాశుపక్ గారితో యీ దినం, రామనగరం శ్రీ పి. వి. సుందరవరగులు గారున్ను, పుత్తూగుకాలూకా కాంగ్రెసు సంఘ్యాక్షులు శ్రీ యీ భ్యామి నాయుడు గారున్ను సంప్రదించి రైతుల కష్టములను వారికి నివేదించిరి ఇదివరలో సూడు పాతి బాకీలకు వడ్డీకట్టి వసూలు చేయు ఆచారము ఎస్టేటులో లేనియు, చట్టప్రకారం వారి కాయధికారమున్నను ఆ పద్ధతి ఆచరణలో లేదనియు, ఇది కాక శిస్తుతగ్గింపు దర్యలు జరుగుచుండుటచేతను పరుపగ బాలు గేండ్లు కౌలుకు పరిస్థితులు సంభవించినందువల్ల రైతులు చాల కష్టనష్టముల పాలైయున్నారనియు, యిప్పుడు పాతబాకీల వసూలు విషయములో వడ్డీకట్టిం వసూలు చేయుట ప్రజలను మరింత బాధించినట్లవుననియు బోర్డువారికి శ్రీ సుందరవరదులు గారు నివేదించిరి

బోర్డు మెంబరు గారు సావధానముగ వినియీ విషయమై గవర్నమెంటువారికి వ్రాయుదుమనియు, యింతకు లోపుగ వడ్డీకట్టి వసూలు చేయు పద్ధతిని నిలుపుదల చేయగలుగుననియు, యింతవరకు వసూలైన కేసులలో అదనపు మొత్తమును 1860 శిక్షలోని చెల్లుకట్టించెదమనియు హామీ ఇచ్చినట్లు తెలియుచున్నది

తిరుమల తిరుపతి దేవస్థానపు యెస్టేటులోని తిరుత్తని, కచ్చినాడు కాలూకాలలో సర్వకౌలుదిన ప్రదేశాలలో పంటనే పాటి కొల్గంటు ప్రయత్నము జరుపుచేయుంచెదమని కూడ శ్రీ కాశుపక్ గారు శాయబారగ్గనుపకు తెల్పిరి

ప్రకటన

పల్లికోనలో (గుంటూరుజిల్లా) మా ఆంధ్రదైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిబ్యాత్తపై విక్రయించుటకు శ్రీ పి. వరసింగరావు గారి స్థానే శ్రీ ఎల్ ఇ నాయుడుగారిని 1 11–1950 నుండి నియమించడమైనది.

* * *

రేడియో

నవంబర్ 3 శుక్రవారం

విజయవాడ

ఉ 6 55 ప్రాతఃస్మరణం 7 తెలుగున వార్తలు 7-15 ఎం ఎస్ సుబ్బులక్ష్మి (రి). 7 30 కంచర్ల సుబ్బారాయుని నాగస్వరం 8 ఆంగ్లమున వార్తలు 8 15 గీతావళి బి. ఎస్ రాఘవరావు.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 చిత్రవాణి (రి). మళ్ళీ పెళ్లి, శైలజ, కీలుగుర్రం కృష్ణప్రేమ, ద్రోహి, ప్యార్ కీజిత్, పునర్నిలన్, పూంతీ, వన్నా 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 పాటలు నిలయ విద్యార్థులకు. 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు.

సా 5-30 కంచర్ల సుబ్బారాయుని నాగస్వరం, 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6 20 శాస్త్రగీతాలు బి ఎస్ రాఘవరావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం. కార్యములలోగ్రామజీవితము బసవపురాణము ప్రసంగం బలిరేలువంగలతి అష్టపది. విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మీ కేమిస్తారు రూపకం, రచన గోపాలకృష్ణ 7-30 పి. వి. శాస్త్రి కథ. 7-45 ప్రస్తుత విశేషము. నేటి ఆహారపరిస్థితి ప్రసంగం ఎన్ వి. సుబ్బయ్య 8-0 శ్రీ కృష్ణరాయ భారము హరికథాకాలక్షేపం నడిపాటి శ్రీరామమూర్తి భాగవతార్ 9 0 ఆంగ్లమున వార్తలు 9-15 గీతమంజరి కీర్తనలు. అర్ బాలసరస్వతి 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7-0 స్వాగతము. 7 30 ఎస్ రామచంద్రన్ 8-0 ఆంగ్లమున వార్తలు

మ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 1-0 సుహితాకుండలి తమిళమున 1-30 ఆంగ్లమున వార్తలు. 1 40 హిందీలో వార్తలు 1 50 ఫిలిం సంగీతం కి పంకజవల్లి చక్రధారి, బాలం. 2-10 (రి) పలె 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4-0 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్య సంగీతం కి కార్డులు

సా 5-30 జ్ఞాన సంతానం. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము. ఆంగ్లమున 6 20 ఎస్ వి మూర్తి. 7-0 గీతమంజరి కీర్తనలు 7-30 [illegible] 7-45 జంత్రపుష్పాలు 8 0 ఎం [illegible] 8-30 పి. జోసైయప్పభాగవతార్ గోటువాద్యం 9-0 ఆంగ్లమున వార్తలు విశ్వవిద్యాలయాలకు ఆంగ్లప్రసంగం [illegible] పలె 10-30 [illegible]

[illegible] 7-10 [illegible] పలె [illegible] కార్మికుల కార్యక్రమం. 12 35 [illegible] పాఠశాలల విద్యార్థులకు వ్యవసాయము, రసాయనికపు పదార్థాలు, ప్రపంచం చూడబోతున్న ధర్మల్ ఎలెక్ట్రిక్ స్టేషన్, రూపకము పచ్చయప్ప ఉన్నత పాఠశాలల విద్యార్థులు. 1 గీతమాలిక (రి) 1 30 (ఎ) పలె 1-40 ఫిలిం సంగీతం (రి) 1-50 తెలుగున వార్తలు 2 పరయిలిస్ నిలయ విద్యార్థులకు 2 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శిల్పాభ్యుదయము అరబ్బీయులు ప్రసంగం సేవా నైపుణ్యమునకు ప్రతిఫలము, విశేషములు, ప్రసంగం, హిందీ పాఠము. 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఏలా పని చేస్తాయి. కెలిభోస్ ప్రసంగం పాటకథ కొంగ పీత వ్యాధులు ప్రేగులకు కలిగే వ్యాధులు వైద్యుని ప్రసంగం

సా. 5-30 (ఎ) పలె 5 20 సాయం సంగీతం (రి) జి సీతారామయ్య 6-30 గ్రామస్థుల కార్యక్రమం కాకాలలో గ్రామజీవితము, బసవపురాణము, ప్రసంగం, [illegible] లుంగ, అష్టపది విశేషాలు, ప్రకటనలు, ధరలు వాతావరణము. 7 తెలుగున వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం మీ కేమిస్తారు రూపకం, రచన గోపాలకృష్ణ 7-30 పి. వి. శాస్త్రి 7-45 ప్రస్తుత విశేషము. నేటి ఆహారపరిస్థితి ప్రసంగం ఎన్ వి. సుబ్బయ్య 8-0 శ్రీ కృష్ణరాయ భారము హరికథాకాలక్షేపం నడిపాటి శ్రీరామమూర్తి భాగవతార్ 9 0 ఆంగ్లమున వార్తలు 9-15 గీతమంజరి కీర్తనలు. అర్ బాలసరస్వతి 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7-0 స్వాగతము. 7 30 ఎస్ రామచంద్రన్ 8-0 ఆంగ్లమున వార్తలు

మ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 1-0 సుహితాకుండలి తమిళమున 1-30 ఆంగ్లమున వార్తలు. 1 40 హిందీలో వార్తలు 1 50 ఫిలిం సంగీతం కి పంకజవల్లి చక్రధారి, బాలం. 2-10 (రి) పలె 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4-0 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్య సంగీతం కి కార్డులు

సా 5-30 జ్ఞాన సంతానం. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము. ఆంగ్లమున 6 20 ఎస్ వి మూర్తి. 7-0 గీతమంజరి కీర్తనలు 7-30 [illegible] 7-45 జంత్రపుష్పాలు 8 0 ఎం [illegible] 8-30 పి. జోసైయప్పభాగవతార్ గోటువాద్యం 9-0 ఆంగ్లమున వార్తలు విశ్వవిద్యాలయాలకు ఆంగ్లప్రసంగం [illegible] పలె 10-30 [illegible]

ఇండియా అమెరికాల మనస్పర్ధి

త్వరలోనే సమసిపోగలదని కేస్కార్ అభిప్రాయం

న్యూయార్క్, అక్టోబరు 30: భారత విదేశాంగ శాఖా ఉపమంత్రి డాక్టరు వి వి కేస్కార్, తన గౌరవార్థం ఇండియా లీగ్ అధ్యక్షుడు యేర్పాటుచేసిన విందుసభలో ప్రసంగిస్తూ "అమెరికా ఇండియాల మధ్య యిప్పుడు కొంచెం విభేదము, మనస్పర్ధ వచ్చినట్లు కన్పిస్తున్న, యీ విభేదము, మనస్పర్ధలు నిస్సంశయంగా నశించి పోగలవు అని అన్నారు

ఉభయ దేశాల బుద్ధిమంతులు, ఒకటే ప్రజాస్వామ్యజీవిత మే రెండింటి పరమాశయము కాబట్టి ఇప్పుడు అలవుకొన్న యీ అపపూర్వములు స్పర్ధలు అంతరించి, ఉభయ దేశాల ప్రజలు, యితరపూర్వకంటే, మన్నిహిత మైత్రీ సహకారములను పెంపొందించుకోగలరని నా నమ్మకం" అని కేస్కార్ అన్నారు.

అమెరికా కాంగ్రెసు సభ్యుడు ఇమ్మాన్యుయల్ సెల్లర్, పత్రికా సంపాదకీయ రచయితలు, పత్రికా విలేఖరులు అనేకమంది ప్రముఖులు యీ విందుసభకు వచ్చారు కేస్కార్ అమెరికా వచ్చి పెలరోజులు పైగా అయింది ఐక్యరాజ్య సమితికి భారత ప్రతినిధి వర్గ పక్షుడుగా యీయన వచ్చాడు.

ప్రత్యేక సమస్యలపై అమెరికన్ ప్రజాభిప్రాయమును కనుగొనుటకు ప్రయత్నించాను

"భారత విదేశాంగ విధానమును ఎంత విస్పష్టంగా తెలియజేసి నప్పటికీ, భారత దేశమును, అమెరికన్ ప్రజలు అపార్థం చేసుకుంటు నే ఉన్నట్లు తెలుసుకొని నేను చాలా వ్యథచెందుతున్నాను ప్రపంచ శాంతి సంరక్షణే భారత ప్రభుత్వ పరమాశయం ఎంతటి జటిలమైన అంతర్జాతీయ వివాదములైనా, రాయబారాల ద్వారా, చర్చల ద్వారా పరిష్కరించుకో ప్రయత్నించడమే యుద్ధాన్ని నివారించుటకు ఉత్తమ మార్గమని మా నమ్మకం యుద్ధం ద్వారా వివాదములను సమస్యలను పరిష్కరించుకో వచ్చునని మా వాదాన్ని పోషించుట అభిప్రాయం అయినా, దురాక్రమణను ఎంతమాత్రము సహించబోమని మేము స్పష్టంగా చెప్పాము ఒక దేశం మరొక దేశంపై దురాక్రమణ జరిపితే ఆ దురాక్రమణ ఏ పాటుతోనైనా సరే ఒక్కటే సహించాము, యిక అనేక కారణాలు, దురాక్రమణకు తయారవుతున్నాయి కాబట్టి యీ దురాక్రమణను — శాంతి గానివ్వండి, కొరియాలో గానివ్వండి — యెక్కడైనా సరే ప్రతిఘటించుటకు మేము కృతనిశ్చయులమైనా

[illegible] విషయమై ప్రస్తావిస్తూ యింగుకు [illegible] చిన పూర్తి వివరాలు సమితిలోని [illegible] ప్రతినిధి [illegible] కి అందలేదని కేస్కార్ అన్నారు

"ప్రపంచంలో రెండు రాజ్యకూటములలో యే ఒకదానిలోనూ మేము చేరలేదు అలా చేరకుండా విడిగా ఉంటేనే ఉభయ రాజ్యాలకూటములను దగ్గిర చేర్చడానికి ప్రయత్నించవచ్చునని తద్వారా, ప్రపంచశాంతికి కృషి సలిపిన వారమవుతామని మా నమ్మకం ప్రపంచంలో గల రాజ్యాలన్నీ, యేదో ఒక కూటమిలో కలిసిపోతే రెండు భిన్న క్షేత్రములుగా చీలిపోవడం సంభవిస్తుంది యుద్ధం అనివార్యమవుతుంది అదిగాక ఇలా రెండు క్షేత్రములుగా ప్రపంచరాజ్యాలు చీలిపోతే, ఏ సంఘటనలైనా బుజాన్నాని న్యాయంగా పరిశీలించగల సామర్థ్యం వాటికి ఉండదని నా గూడా మేము అభిప్రాయపడుతున్నాము ఇలా మానవచక్షణకి కన్ని కృంఖలాబద్ధం చేయడానికి మేము ఒప్పుకోజాలము అంతిమాత్రంచేత ప్రపంచానికదైనా విపత్తు కలోలము సంభవిస్తే, మేము ప్రశాంతచిత్తంతో, మూసుపట్టనట్టుగా కూర్చుంటామని అనుకో వద్దు మమ్మల్ని విమర్శించేవారు ఎలాంటి పొరపాట్లు, తప్పులు చేసెదరో మేము అలాంటి పొరపాట్లను, తప్పులను చేయడానికి అవకాశం లేకపోలేదు అయినా, యే రాజ్యాన్ని లేదా ఏ కూటమును అంటిపెట్టుకొని వుండడం మా అభిమతం కాదు, "

పాశ్చాత్య ప్రపంచంలో అమెరికాగొప్ప ప్రజాస్వామ్య రాజ్యమై తే ప్రాచ్యప్రపంచంలో భారత దేశమే గొప్పప్రజాస్వామ్య రాజ్యము "మాదిచైతన్యవంతమైన సజీవమైన ప్రజాస్వామ్యము యేరకమైన నియంతృత్వానికైనా శాశ్వతవిరుద్ధము అమెరికా విధానము, అమెరికన్ ప్రజల మనోభావాలను అర్థంచేసుకోవడానికి మేము ప్రయత్నిస్తున్నాము అలాగే అమెరికా మా విధానాన్ని మా మనోభావాలను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాలి "

కొరియాలో 38 వ అక్షాంశమును సమితి సేనలు దాటుట విషయంపరించి కేస్కార్ యిలా అన్నారు

"మేము అవలంబించిన వైఖరిని పరిగణనలో నిర్వహణ అక్కడ ఊర్మిళాదేవి నిద్ర పోస్తారూపకము రచన పి ఎస్ ఆర్ ఆంజనేయశాస్త్రి గ్రామవినోదాలు పగటి వేషగాళ్లు ప్రసంగం సంధ్యావందనము 8-15 జపభాగ్యేశ్వర్లు. జపభాగ్యేశ్వర్లు లేకపోతే ప్రసంగం ఎం శ్రీనివాసరావు 8 30 కిసలూర్ ఎస్ మీనాక్షి సుందరంపిళ్లై కర్నాటక సంగీతం 8-45 గ్రామజీవితం అధికారులతో వ్యక్తిగత కూరగాయల పంట సంస్థానం విశేషాలు మాట్లాడుట ధరలు వాతావరణము 7 తెలుగునవార్తలు 7-15 గ్రామజీవిత స్త్రీలకార్యక్రమం నిర్వహణ అక్కడ ఊర్మిళాదేవి నిద్ర పోస్తారూపకము రచన పి ఎస్ ఆర్ ఆంజనేయశాస్త్రి గ్రామవినోదాలు పగటి వేషగాళ్లు ప్రసంగం సంధ్యావందనము 8-15 జపభాగ్యేశ్వర్లు. జపభాగ్యేశ్వర్లు లేకపోతే ప్రసంగం ఎం శ్రీనివాసరావు 8 30 కిసలూర్ ఎస్ మీనాక్షి సుందరంపిళ్లై కర్నాటక సంగీతం 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9 30 ఉర్దూలో వార్తలు 10. భజనగీతాలు మనోరమా దేవి 10-15 సంగీతము [illegible]

దేశ పరిపాలనా నిర్వహణకు సిద్ధంగా ఉండండి

భారత యువజనులకు రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

కలకత్తా, అక్టోబరు 31 "పిలుపులకాగానే దేశపరిపాలనా బాధ్యతను నిర్వహించగలిగేందుకు సంసిద్ధంకండి"అని భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ యువజనాన్ని ఉద్బోధించారు.

నగరంలోని 21 యువజన సంస్థలు యీ ఉదయం రాజేంద్రబాబుకు సమ్మానపత్రము సమర్పించినవి. ఈ సమ్మానమునకు అధ్యక్షుడు ప్రసాద్ సమాధాన మొసంగుచూ "అనేక సంవత్సరాలపాటు తీవ్రపోరాటం సాగించి అశేషత్యాగాలుచేసి సంపాదించుకొన్న స్వాతంత్ర్యమును యిప్పుడు రక్షిస్తూ ఉన్నవారు వృద్ధులై గతించిపోగానే, ఆ కష్టార్జిత స్వాతంత్ర్యరక్షణభారం యువకులైన మీరు మోయవలసి ఉంటుంది. ఆ సమయం రాగానే దేశపరిపాలనాబాధ్యతలు నిర్వహించగలుగుటకు సిద్ధంకండి. పరిపాలనాయంత్రాన్ని నడుపుటకు కేవలం దైహికమైన ఆరోగ్యము బలమేగాదు, మేధాసంపత్తి అవసరం" అని అన్నారు.

"దేశాన్ని సౌభాగ్యవంతం చేయాలి అగ్రరాజ్యశ్రేణిలో సముచితమైన స్థానాన్ని పరిగ్రహించగలశక్తి సమకూర్చాలి దేశం అభ్యుదయం పొందనిదే, స్వాతంత్ర్యంవల్ల ప్రయోజన మేమిటి ?" అని రాజేంద్రబాబు అన్నారు

ద్రవిడకజగం దురుద్యమం

దక్షిణ భారత వాణిజ్యమండలి నిరసన

మదరాసు, అక్టోబరు 31 నగరములోని ఉత్తరాది వాళ్ళ దుకాణములను ద్రవిడకజగం వారు పికెటింగ్ చేయుటవలన వర్తకులకు ఇతర ప్రాంతములోని దక్షిణాదివారికి అపారమగు నష్టము కలుగునని భావించుచూ ద్రవిడకజగంవారి ఈ దురుద్యమమును మొట్టనే ఆపుచేయుచు తుదర్యత తీసుకొనవలెనని ప్రభుత్వమును కోరుచు దక్షిణ భారత వాణిజ్యమండలివారు ఒక తీర్మానమును చేసిరి

ప్రజలు ద్రవిడకజగం ఉద్యమమును లెక్కలోనికి తీసుకొనక యథాపూర్వము పాతరస్సముతో వ్యవహరించవలెనని కూడ తీర్మానములో విజ్ఞప్తిచేశారి

తిరువాంకూరు - కొచ్చిన్‌లో 2, 3 ఫారాలకు హిందీ నిర్బంధం

తిరువనంతపురం, అక్టోబరు 31: తిరువాంకూరు కొచ్చిన్ సంస్థానంలోని ఉన్నత పాఠశాలల్లో 2 3 ఫారాలకు హిందీ నిర్బంధం కావింపబడింది. 4, 5, 6 ఫారాలకు వచ్చే సంవత్సరం ప్రారంభించనుంటి హిందీని నిర్బంధంగా చేస్తారు

అర్థం చేసుకోలేకపోయారు ఈసరిశాద్దుదా మే ముందుగా ఉత్తర కొరియాన్లు బుది తెలుసుకొని సహాయార్థానికి రావడానికి వ్యవధి యివ్వాలని మేము స్పష్టంగా సూచించాము. ఇలా వ్యవధి యిచ్చినట్లయితే, దూరప్రాచ్యంలో ఉద్రిక్తత సమసి పోవడానికి వీలయ్యేది దూరప్రాచ్యంలో ఆయుధాలు పరస్పరం బాగా అవగాహన పడవలసి అవకాశం ఉండేది అంతేగాక ఉభయ కొరియాల ఐక్యతకు, శాంతిపరిస్థితులు నెలకొనడానికి వీలేర్పడేది

"కమ్యూనిజం అంటే భారతదేశంలో ఎక్కువ సానుభూతి ఉన్నదని అమెరికనకు తా అపోహ ఉన్నవి అమెరికన్లలో చాలామంది, సోషలిజానికి కమ్యూనిజానికి తారతమ్యం తెలియకుండా ఉన్నట్లున్నది ఈ దృష్టితో చూస్తే, బ్రిటన్‌లో యిప్పుడున్న ప్రభుత్వంకూడా కమ్యూనిస్టు ప్రభుత్వమే నవాలి భారత ప్రజలకుకమ్యూనిజం అన్నా భారత కమ్యూనిస్టుపార్టీ అన్నా అంత అభిమానము, సానుభూతి ఉన్నదని నేననుకోను పైగా భారత కమ్యూనిస్టుపార్టీ బలము, పలుకుబడి క్షీణించిపోతున్నవి

భారతదేశంలో దారిద్ర్యమే ప్రధాన సమస్య దేశసంపద పక్కగా పంపిణీ అవాలని భారత ప్రభుత్వము ప్రజలు అభిలషిస్తున్నారు అమెరికాలో పరిస్థితులకు భారత దేశ పరిస్థితులకు తొక్కడా జోలికేలేదు అమెరికా ఏరి పత్రికలిలిస్తాయో, అవి భారత దేశంలో సత్ఫలితాలివ్వవు పోవచ్చు "కమ్యూనిజాన్ని ఎగురోక్కగలమార్గ మల్లా ఒకటే అది ప్రజల జీవనప్రమాణాన్ని అభివృద్ధిచేసి, ప్రజాస్వామ్య జీవితి ప్రయోజనాలేవో ప్రజలకు చవిచూపాలి ఆసియాసమస్యలను పాశ్చాత్యులు సరిగా అవగాహన చేసుకోలేకపోయారని మాకు గట్టినమ్మకం ఉన్నది ఆసియా ప్రజల యథేచ్ఛా పూర్వక సహకారాన్ని పొందడమే కమ్యూనిజాన్ని నిరోధించగల ఏకైకమార్గం అలాచేయాలంటే ప్రజాస్వామ్య ప్రయోజనాలను వారికి చవిచూపాలి

ఆసియా ప్రజల సహకారము పాశ్చాత్యులకు లేనిది, కమ్యూనిజమునగాని తత్వాన్ని గాని అరికట్టగలుగుట అసాధ్యము. ప్రస్తుతి ప్రపంచపమస్యలకుశాంతియుత పరిష్కారం అసాధ్యం ఆసియాను నిర్లక్ష్యంచేయు వీలు లేదు

"భారతదేశంలో ప్రజాస్వామ్యమును బలపరచి సుస్థిరం చేయడానికి, అమెరికాకు అనేకవిధాల వీలున్నది" అని కేస్కార్ అన్నారు

కమ్యూనల్ జి. ఓ

మద్రాసు ప్రభుత్వం పై సుప్రీం కోరుకు ఫిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబరు 31 32 వ నిబంధన ప్రకారం సుప్రీం కోర్టులో ఇవాళ కాళులు పరచిన ఒక ఫిర్యాదు మద్రాసు ప్రభుత్వం వారి కమ్యూనల్ జి ఓ ను సవాలు చేస్తున్నది

ఈ ఫిర్యాదు సెలూరు బాస్తవ్యులైన వెంకటరమణ గారు చేశారు కొత్త రాజ్యాంగం ప్రకారం కులాలకు పూచీ యివ్వబడిన ప్రాథమిక హక్కులకు విరుద్ధమైన ఈ జి ఓ నను పరించి శాసన జిల్లా మునసబు ఉద్యోగానికి ఎన్నుకోబడలేదని ఆయన ఆక్షేపణ.

ప్రపంచశాంతి మహాసభ

లండను, అక్టోబరు 31 నవంబరు 13-19 తేదీల్లో పెప్పీల్లులో జరగనున్న ప్రపంచ శాంతి మహాసభకు దాదాపు 2100 మంది ప్రతినిధులున్ను, 850 మంది ప్రముఖవ్యక్తులున్ను, ఆహ్వానింపబడినారు. వీరిలో చాలమంది మహాసభకు సుదూర ప్రదేశాలనుంచి రావలసి వున్నది

మహాసభకు వచ్చే విదేశీప్రతినిధులకు స్వాగతోపచారాలు నిర్వర్తించే స్వాగత సమితిలో పనిచేయుడానికి సుప్రసిద్ధ బ్రిటిష్ కండక్టరైన సర్ ఎడ్వర్డ్ బాట్టు సమ్మతించారు.

విజయవాడ వార్తలు

ఇండియన్ మెడికల్ గ్రాడ్యుయేట్ డాక్టరు యం ఆర్ ఆరాధ్యగారి అధ్యక్షతను ఇక్కడ అక్టోబరు 27 వ సమావేశమై ఒక ఆడిటోరియమ్ కమిటీని ఏర్పరిచారు ఈ కమిటీకి డాక్టరు వి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షుడుగాను, డాక్టరు కొమరవాటి అంజనేయశర్మగారు ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనారు డిసెంబరులో మహాసభలు జరుపనిశ్చయించారు

* * *

అరుణోదయ నాట్యమండలివారు ప్రముఖ సంగీత దర్శకుడు రాజేశ్వరరావుగారికి నవంబరు 11 వ సన్మానం చేయాలని తీర్మానించారు ఆ సమయంలో బహిరంగ సభ దాల (మునిసిపల్ కమిషనర్ గారి కుమార్తెలు) నాట్యాలు, "జీవనరంగ కొరికలు" నాటక ప్రదర్శనం ఏర్పాటుచేశారు.

* * *

స్థానిక డివై యస్ పి నారాయణస్వామి, ఇన్‌స్పెక్టరు వెంకణ్ణగార్లు విజయవాడలో జూదమాడుతున్న 10 మందిని అరెస్టు చేసి, రు 790-6-8 స్వాధీనంచేసుకొన్నారు స్పెషలరీ సబ్ మేజస్ట్రేటు నాగేశ్వరస్వామిగారు జూదరులకు తలా రూ 30/ లు, లాడ్జి యజమాని వుద్దిశేని వెంకటసుబ్బారావుకు తలా 50/ ల జుర్మానా విధించారు

* * *

18 ఏళ్లుగా ఇక్కడి పోస్టాఫీసులో పని చేస్తూ ఇప్పుడు పామర్రు పోస్టుమాస్టరుఅయిన యస్ యస్ సింగుగారి గౌరవార్థం స్థానిక తపాలా బంట్రోతులు, క్రిందితరగతి సిబ్బంది సంఘంవారు విందుచేశారు అరికెపూడి రామనాథం, కోటేశ్వరరావునాయుడు ఎస్ త్రిరామమూర్తి, పి గంగరాజు, షేక్ ఇస్మాయిల్, కె దుర్గారావు, డి వెంకటేశ్వరరావు, పి సుబ్బారావుగార్లు సింగుగారిని గురించి ప్రసంగించారు

* * *

29-వ స్థానిక రజకసంఘ సమావేశం చైపిల్ల పన్నయ్యగారి అధ్యక్షతన జరిగింది కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా తిరిగి నియుక్తుడైన కళా వెంకట్రావుగారిని అభినందించారు

* * *

కొనరాని సేరాల్ని చేస్తూ, చిల్లర పల్లర కొంగతనాలకు ఒడిగట్టావుస్నారనే నేరం పై 17 మంది కూలీలను విజయవాడపోలీసులు పట్టుకొన్నారు.

* * *

గడచినవారంలో ఇక్కడ మునిసిపిపల్ టాక్సు రోజాకు 8 డాక్టర్లలిచ్చిన్నాన్ని మాత్రమే ఇచ్చారు

* * *

ప్రభుత్వం పెల్లంగార పేరిట 1 కి 10 అణాలు మింగకూడదని ఆజ్ఞాపించినా, ఇక్కడి కూరగాయ వర్తకులు రు 1-10-0 చొప్పునఅమ్ముతూనే వున్నారు

* * *

శ్రీకనకదుర్గామల్లేశ్వరక్షేత్రంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి

నగిరిఫిర్కాలో పరమేశ్వరన్ గారి పర్యటన

నగిరి, అక్టోబరు 28 గ్రామాభ్యుదయ శాఖామంత్రి వి పరమేశ్వరన్ గారు, జిల్లా అధికారి శ్రీ కామరాజు ఎస్ కొత్తకన్ను (ఎం ఎల్ ఎ) గార్లతో నేడు తిరుత్తనిలుంచి కాలినడక వచ్చారు గ్రామముల సమీప పరిసరాలలోనూ, గ్రామాభ్యుదయ శాఖాధికారి అదివారాయణగార్లు జిల్లా స్వాగతమిచ్చారు మంత్రిగారు అభ్యుదయశాఖ కార్యాలయం, ఏకాదికాలనీ, పరిశీలించి ప్రజాలయములను దర్శించారు సారి జనులు మంత్రిగారికి వినతి పత్రాలను సమర్పించారు

ఆరూరు, పమ్మారు, జగన్నాథపురం కీరంబాకం, కదిరవేడు, నిండ్ర గ్రామాలలో కొనసాగిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి మంత్రిగారు సాయంత్రం పెల్లారు

డ్రై బ్యాటరి ఎనిడిసి
7 వాల్వు, ఆల్‌వరల్డు, 3 బ్యాండ్
అమెరికన్ కోపలాండ్
పోర్టబుల్ రేడియో
క్యాటలాగు ధర రు. 595/-
నికరం రు. 860/-
MANOCHA LTD
61 Mall Lucknow

నోటీసు

మద్రాసు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు, విజయనగరం
O P No 106/1950
పిటీషనర్లు (1) బుర్రా అప్పలరాజు (2) తోట వెంకటాచలం
రెస్పాండెంటు - శ్రీ రాజా శాఖ వెంకట మహీపతి సూర్యారావు బహద్దరువారు పాలి మద్రాసు

రెస్పాండెంటు వారియొక్క వీరవరం C. I మొట్టమొదటిసారి గవర్నమెంటు వారిచే ట్రిబ్యునల్ కోర్టులో దాఖలు చేయబడిన అధ్యాపన కౌంటర్ క్లేమ్‌లో నుంచి పిటీషనర్లకు కౌనాడి సబు కోర్టు O S నం 24/1948 యందు డిక్రీ ప్రకారము అప్పలసిన బాకీలన్ను పెట్టి తిమకు యిచ్చి వలసి వచ్చినా పిటీషనర్లు ఎంతో పైసెంబరు పిటీషను దాఖలుచేయ యున్నారు యిందుకు ఎవరికైనను అభ్యంతరములున్నయెడల 28 11 1950 తేదిని పదులు 11 ఘంటలకు ట్రిబ్యునల్ కోర్టువారి యెదుట మాకోసులో తెలియపరచుకోవలెను.

లక్కరాజు ఎస్ నరసనారాయణ్,
పిటీషనర్ల అడ్వకేటు.

ప్రకటన

ఎం. అండ్ ఎస్ ఎం రైల్వే

వ్యాపారసంస్థలకు 1950 నవంబరు 1 వ తేదీనుండి 1 500 మైళ్ల ప్రయాణమునకు పరిమితి మొదటి, రెండవతరగతి మైలేజి కూపన్ పుస్తకములు దిగువ తెలిపిన ఖరీదులకు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌వద్ద అమ్మకమునకు కలవు యివి ఎరికే జారీ చేయబడుచున్న 8,000 మైళ్ల పుస్తకములకు అదనముగా లభ్యపడును.

మొదటి తరగతి మైలేజి కూపన్ పుస్తకము 1 500 మైళ్లకు రు 197 8 0
రెండవ తరగతి మైలేజి కూపన్ పుస్తకము 1 500 మైళ్లకు రు 109 8-0

ఈ పుస్తకములు 8,000 మైళ్ల పుస్తకములకు వర్తించు అన్ని షరతులకు లోబడి జారీ చేయబడును

"వ్యాపారము, పరిశ్రమలకు సంబంధించిన ఖరచులకు మాత్రమే యీ పుస్తకము పరిమితము చేయబడిన యీ మైలేజి కూపన్ పుస్తకముల అమ్మకము, 1950 నవంబరు 10 వ తేదీనుండి గవర్నమెంటు ఉద్యోగులకుగూడ వర్తింపజేయబడును గవర్నమెంటు ఉద్యోగులకు ఈ పుస్తకములు దరఖాస్తుమీద, మద్రాసులోని చీఫ్ కమర్షియల్ మానేజరు ఆఫీసునందు మాత్రమే జారీ చేయబడును

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్
మేనేజింగ్ ఏజంట్లు:
ఈస్ట్రన్ షిపింగు కార్పొరేషన్ లిమిటెడ్
★
మద్రాసు - నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము
"యస్. యస్. జలగోపాల్"
ఇండియా మలయా రేంగు మధ్య క్రమముగా ప్రయాణంచేసే భారతీయ నౌక
24_11_1950న మద్రాసునుండి ★ 25-11-1950 న నాగపట్నంనుండి
అయితే రేపు మలయాకు పోతున్నది.
సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు యివ్వబడును.
మొదటి రెండవ క్లాసులు పాసాకు ప్రయాణీకులకు సదుపాయములు తగినంత గలవు.
కాకాడుంక మాంసాహారులకు వేరువేరుగా కోసిన సదుపాయములు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడినవి.
సింగపూర్,
పినాంగు, స్వెటన్‌హామ్ రేవులకు సరుకులు కూడా తీసికొని పోబడును
క్రొత్త వివరములకు వ్రాయండి
ఏజెంట్లు
కె పి. వి. షేక్ మహమ్మద్ రౌదర్ అండు కంపెనీ,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు 1 వండగళాల, నాగపట్నం.
కంతి "EASTSHIPCO" Madras & Nagapattinam
ఫోన్ 4972/3 మద్రాసు. 02 నాగపట్నం

2 - 11 - 50 తేదీనుండి విడుదల
మదరాసు, అశోక్ లో
రోజూ 3 ఆటలు: మధ్యాహ్నం 3-0, సాయంత్రం 6 15, రాత్రి 9-30 కలుపుకొని
ప్రఖ్యాత సినిమా కాక
మునవాత్ సుల్తానా
★ ★ ★
ప్యార్ - కీ - మంజిల్
రెహమాన్ గోపీ పాల్గొన్న చిత్రం
మృదుమధురమైన సంగీతము, పటుత్వమైన కథ కలిగిన చిత్రం.

మహారాజా బీడి ఉపయోగించండి
MAHARAJA BEEDI
మహరాజా బీడి
T.M T.M
V.S.N.
MAHARAJA BEEDI FACTORY RANIPET

సుందరమైన టి వి కుముదిని తన చర్మమును సుందరముగా నుంచుటకు లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎంచుకొనును—ఇందుకు కారణము ఆమె ఇప్పుడు చెప్పుచున్నది!
"నా చర్మ సౌందర్యమును కాపాడుకొనేటందుకు లక్స్ టాయ్‌లెట్ సబ్బును నేను వాడుచున్నాను. నేను సినిమాలలో నటించునప్పుడు నా చర్మ సంరక్షణలో రోజూ నెట్టి నాకిష్టమైన సబ్బుతో నా చర్మమును శుభ్రపరచుకొనుచున్నాను నాకు తెలుసును కాబట్టి" అని తన అనుభవము వివరించుకొన్నది. "మరియు అందమైన నా చర్మ సౌందర్యమును కాపాడుకొనుట నాకు మహా ఇష్టము."
తెల్లనైనవి మరియు, శుద్ధమైనవి మరియు, మనోహరమైన పరిమళముతోగూడినవి మరియు వైశాల్యమైన లక్స్ సబ్బుతో మీ చర్మమును సుందరముగాచూడ ఉంచండి!
LUX
LTS. 236 198 TL

Edited, Printed Published by S Sambhu Prasad at the Andhra Patrika Press
No 7, Thambu Chetty Street, G. T. Madras.